# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 28 జనవరి 2023


## లోకేష్ పాదయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి



రాయచోటి.జనవరి27 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి మాజీ మంత్రి నారా లోకేష్‌బాబు శుక్రవారం కుప్పం నుంచి ప్రారంభించిన పాదయాత్రలో రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ ఆర్.రమేష్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. పాదయాత్రకు నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో భారీగా వెళ్లారు. లోకేష్‌బాబుతో కలిసి తొలి అడుగు వేసి పాదయాత్రలో పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ అధికారుల తనిఖీలు..



రాయచోటి రూరల్, జనవరి 27, ప్రభాతవార్త:

మండలంలోని వెల్లటూరు గ్రామంలోని ఎం/ఎస్ ట్రేడర్స్, శ్రీ ఈశ్వర ట్రేడర్స్‌ను శుక్రవారం కడప రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి ఉమామహేశ్వర్ ఏఎస్పీ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించారు. తనిఖీలో భాగంగా దుకాణాల స్టాక్ రిజిస్టర్, లైసెన్స్, ఇన్వాస్‌లు తదితర వాటిని పరిశీలించారు. ఎరువులు, పురుగు మందులు నకిలీ విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ దాడుల్లో రామకృష్ణా, బాలగంగాధర్, కిశోర్, ఏఈ జనార్ధన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## మాతృ మరణాలు లేని జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయండి

### జన్మనిస్తూ తల్లి శిశువూ మరణించకూడదు : ఓఎస్‌డి రఘునాథ్





కడప, జనవరి 27, ప్రభాతవార్త:

వైద్యులు అంకిత భావంతో భాద్యతయుతంగా విధులు నిర్వర్తించినపుడే ప్రసూతి సమయంలో మాతృ, శిశు మరణాలను అరికట్టగలమని కలెక్టరేట్ ఓ.ఎస్.డి. రఘునాథ్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని విసి హాలులో జిల్లా స్థాయి ప్రసూతి (మాతృ) మరణాల విచారణ, బాధ్యత (ఎం.డి.ఎస్.ఆర్.) కమిటీ సమీక్షా సమావేశం కలెక్టరేట్ ఓ.ఎస్.డి. రఘునాథ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ఓ.ఎస్.డి. రఘునాథ్ తో పాటు.. డీఎంహెచ్ఓ డా. నాగరాజు, రిమ్స్ జి. జి. హెచ్. సూపరింటెండెంట్ వెంకటేశ్వర రావు, హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఓ.ఎస్.డి. రఘునాథ్ మాట్లాడుతూ.. జిల్లాలో ప్రసూతి మరణాల రేటును 0% కు తీసుకువచ్చేందుకు వైద్యాధికారులు, అంగన్వాడీ, ఆరోగ్యకార్యకర్తలు.. ప్రతిఒక్కరూ భాద్యతయుతంగా అంకిత భావంతో పని చేయాలని ఆదేశించారు. గతంలో జరిగిన మాతృ మరణాలకు సంఘటనల వివరాలను, కారణాలకు తెలుసుకున్నారు. పి.హెచ్.సి.లు, సి.హెచ్.సి.లలో వైద్యాధికారులు క్రమం తప్పకుండా వారి పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో నమోదయిన గర్భవతులు, బాలింతల వివరాలను తెలుసుకోవాలన్నారు. గర్భిణీ స్త్రీల ఆరోగ్యం పట్ల మెడికల్ ఆఫీసర్, అంగన్వాడి సూపర్ వైజర్లు నిరంతరం అప్రమత్తంగా ఉండేలా.. ఎప్పటికప్పుడు సమీక్షించాలన్నారు. బాలింతలు, గర్భవతులకు ప్రతి నెలా ఆరోగ్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎప్పుడు ఎలాంటి వాక్సిన్ వేయించుకోవాలన్న విషయాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలన్నారు. కాన్పు కోసం అత్యవసర సమయాల్లో 108 అంబులెన్స్ వాహనం కోసం ఫోన్ కాల్ చేసినపుడు.. వారు ఎంత సేపటికి స్పందిస్తున్నారు..? ఈ మధ్య సమయంలో ప్రాణాలు కోల్పోయారా.. అన్న కోణంలో కుడా విచారణ చేపట్టారు. వైఎస్ఆర్ జిల్లాను మాతృ మరణాలు లేని జిల్లాగా తీర్చిదిద్దడానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని కలెక్టరేట్ ఓ.ఎస్.డి. రఘునాథ్ ఆదేశించారు."జన్మనిస్తూ.. ఏ తల్లీ మరణించకూడదు..! - జన్మిస్తూ.. ఏ శిశువూ మరణించకూడదు..!!" అన్న నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపడుతోందన్నారు. ప్రభుత్వ ఆలోచనలు, ఆశయాలకు అనుగుణంగా.. జిల్లా స్థాయి అధికారులు బాధ్యతగా పని చేయాలన్నారు. సిడీపీవోలు కనీసం వారానికి మూడు సార్లు తప్పకుండా సూపర్వైజర్‌లతో, అలాగే.. పీడి సీడీపీవోలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించాలని సూచించారు. ఆరోగ్య శాఖ, మహిళా శాఖలలో రెండింటి లోను గర్భవతులు, బాలింతల సంఖ్యకు సంబంధించి రికార్డులు ఎలాంటి తేడా లేకుండా ఒకేలా ఉండాలన్నారు. ప్రతి మంగళవారం జరిగే జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో పిహెచ్ సీలు, ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలో ఎలాంటి సమస్యలు వున్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. నాగరాజు, రిమ్స్ జిజిహెచ్ సూపరింటెండెంట్ డా. ఎస్.వెంకటేశ్వర్లు, డి.సి.హెచ్.ఎస్., అదనపు డిఎంఅండ్‌హెచ్‌ఓలు డా. ఖాదర్ వలి, డా. ఉమా మహేశ్వర్, 108 జిల్లా కో ఆర్డినేటర్ నాగరాజు, పీహెచ్ సి, సిహెచ్ సి వైద్యాధికారులు, సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## వైజ్ఞానిక ప్రదర్శనలతో వెలుగులోకి సృజనాత్మక శక్తి

### -విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవాలి -సైన్స్‌తోనే అభివృద్ధి సాధ్యం

### -ప్రతి విద్యార్థి శాస్త్రవేత్తగా ఎదగాలి -జిల్లా స్థాయి సైన్స్ ప్రాజెక్ట్ ప్రారంభంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి





రాయచోటి.జనవరి27 ప్రభాతవార్త

వైజ్ఞానిక ప్రదర్శనతో విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకత శక్తి వెలుగులోకి వస్తుందని రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలోని సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నుంచి రెండు రోజులు పాటు జిల్లా విద్యాశాఖ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలనతో ఈ సైన్స్ పండగ అట్టహాసంగా ప్రారంభమయింది. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యాయర్థులందరూ చిన్ననాటి నుండే సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలన్నారు. వైజ్ఞానిక ప్రదర్శన విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతకు సాన పెట్టే విధంగా ఉండాలన్నారు. వినూత్న ఆలోచనలతో సాంకేతికతను అందిపుచ్చుకుని విద్యార్థులు అత్యున్నత స్థానానికి ఎదగాలన్నారు. గురువులపైనే విద్యార్థుల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని, చిన్ననాటి నుండే విద్యార్థులలో ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకోవాలన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే సైన్స్‌తోనే అది సాద్యమవుతుందన్నారు. మానవ మనుగడకు సైన్స్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా విద్యార్థులు పరిశీలించటం అలవాటు చేసుకోవాలని అప్పుడే మనం అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని భావి శాస్త్రవేత్తలుగా ఎదగవచ్చన్నారు. ఏపిజే అబ్దుల్ కలాం, సర్ సివి రామన్, కల్పనా చావాల్ల, సునితా విలియమ్స్ తదితర మహోన్నత వ్యక్తులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి ఎద్దుల రాఘవరెడ్డి మాట్లాడుతూ విద్య అంటే కేవలం మార్కుల సాధనే కాదని, జ్ఞానం, నూతన పరిశోధనల పట్ల జిజ్ఞాస పెంచుకోవటమన్నారు. విద్యార్థులు స్వేచ్ఛగా ఆలోచించే విధంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మార్గదర్శనం చేయాలని సూచించారు. రాష్ట్రంలోని 26 జిల్లాల్లో అన్నమయ్య జిల్లానే మొట్టమొదటగా సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. సైన్స్ అధికారి మార్ల ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మండలానికి ఐదు చొప్పున 30 మండలాల నుంచి 150 ప్రాజెక్ట్‌లు వచ్చాయన్నారు. వీటిలో ఉత్తమ ప్రదర్శనలను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు పంపనున్నట్లు చెప్పారు. విద్యార్థిని విద్యార్థులకు వారి గౌడ్ టీచర్‌లకు వేరు వేరుగా ఉచిత బోజనం, వసతి ఏర్పాటు చేశామన్నారు. సమావేశం అనంతరం విద్యార్థులు ప్రాజెక్ట్‌లను డీఈవో ఇతర అధికారులతో కలిసి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పరిశీలించారు. ప్రాజెక్ట్‌ల విశేషాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, లక్కిరెడ్డిపల్లి ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, కౌన్సిలర్‌లు సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, సుగవాసి శ్యామ్, పిఆర్టియు రాష్ట్ర క్రమశిక్షణ సంఘ చైర్మన్ శ్రీనివాసరాజు, స్కౌట్స్ జిల్లా సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి, వైఎస్సార్ టిఎఫ్ నేత రెడ్డెప్ప రెడ్డి, సాయి విద్యాసంస్థల డైరెక్టర్ సుధాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సిపి నాయకులు జావీద్, అమీర్

## ప్రజల ఆరోగ్యమే ముఖ్యమంత్రి ధ్యేయం

### ఇరువురికి సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

### ఉపముఖ్యమంత్రి అంజాద్ బాష



కడప, జనవరి 27, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రజల ఆరోగ్య క్షేమమే.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రధాన ధ్యేయం... అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బీ. అంజాద్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం నగరంలో తన క్యాంపు కార్యాలయంలో.. అనారోగ్య కారణాలతో ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న నగరానికి చెందిన షేక్ సికిందర్ కు రూ.4,56,000లు, కొండూరు చిన్నమ రాజుకు రూ.6,00,000ల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను వారి కుటుంబ సభ్యులకు ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా అందజేశారు. ఈ సందర్భంగా.. ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా మాట్లాడుతూ... తన నియోజకవర్గ ప్రజల ఆరోగ్య సమస్యలను తెలుసుకుంటూ.. ఆరోగ్య సమస్యలతో.. ఖరీదైన వైద్య సదుపాయాలు పొందలేని వారికి సీఎం రిలీఫ్ ఫండ్ కోసం రాష్ట్ర ముఖ్యమంత్రికి విన్నవించడం జరుగుతోందన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి కూడా వెంటనే స్పందించి ప్రజల ఆరోగ్య సంరక్షణే ప్రధాన ధ్యేయంగా సహకరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు, కార్పొరేటర్లు, సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి దొంగతనాల కేసుల్లో దొంగ అరెస్ట్

### - రూ.4లక్షలు విలువైన 73 గ్రాములు బంగారం, 402 గ్రాములు వెండి ఆభరణాలు స్వాధీనం

### - 24 గంటల వ్యవధిలోనే దొంగను కనిపెట్టిన వైనం

### - కడప డీఎస్పీ బి.వెంకట శివారెడ్డి




కడప క్రైం, జనవరి 27, ప్రభాతవార్త:

కడప నగరంలోని టుటౌన్ పోలీసుస్టేషన్ పరిధిలో నకాష్ కాపు వీధుల్లో ఓ ఇంట్లో దొంగతనానికి పాల్పడిన షేక్ అక్బర్ అలీని పోలీసులు అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి రూ.4లక్షలు విలువైన బంగారు, 402 గ్రాములు వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం దొంగతనం వివరాలను డీఎస్పీ వెంకట శివారెడ్డి తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వెల్లడించారు. నగరంలోని నకాష్‌వీధిలో నివసిస్తున్న అరిగెల లక్ష్మీ అలియాస్ సుధ ఈనెల 25వ తేదీన మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఇంటికి తాళం వేసి పక్కవీధిలోకి వెళ్లి తిరిగి వచ్చింది. ఈ లోపే దొంగ అక్బర్ అలీ తాళం పగలగొట్టి లోపలికి ప్రవేశించి ఇంట్లోని బీరువా తాళం పగలగొట్టి రూ.2.50లక్షలు విలువైన బంగారు ఆభరణాలను అపహరించాడు. బాధితురాలికి దొంగ తారసపడ్డాడు. పట్టుకునేలోపే పారిపోయినట్లు బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు ఇదే తరహాలో మరో ఇంట్లో రూ.1.50లక్షలు విలువైన బంగారు, వెండి ఆభరణాలను దొంగలించుకున్నాడు. ఈ చోరీ సంఘటనలై జిల్లా ఎస్పీ అన్బురాజన్ ఆదేశాల మేరకు కడప తన పర్యవేక్షణలో కడప టుటౌన్ సీఐ సయ్యద్ హాసం, ఎస్సై సంజీవరాయుడులు తమ సిబ్బందితో కలిసి అనుమానిత వ్యక్తిపై నిఘా ఉంచామన్నారు. కేవలం 24 గంటల వ్యవధిలోనే టుటౌన్ పరిధిలో దొంగతనానికి సంబంధించిన అనుమానిత వ్యక్తి అక్బర్ అలీగా గుర్తించి ప్రత్యేక బృందంతో గాలింపు చర్యలు చేపట్టి గౌస్ నగర్ కేసీ కెనాల్ కట్ట వద్ద అతన్ని అరెస్టు చేయడం జరిగిందన్నారు. అతని వద్ద నుంచి రెండు చోరీ కేసుల్లో రూ.4లక్షలు విలువైన 73 గ్రాములు బంగారు ఆభరణాలు, 402 గ్రాములు వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. అరెస్టు చేయడంలో కృషి చేసిన కడప టుటౌన్ సీఐ, ఎస్సై, ఏఎస్ఐ, హెడ్‌కానిస్టేబుల్, సిబ్బందిని అభినందించడం జరిగిందన్నారు.

## అంగన్‌వాడీ పోస్టులకు మౌఖిక పరీక్ష

### -జనవరి 31 నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు మౌఖిక పరీక్షలు

### -ఐసిడిఎస్ ఇంచార్జ్ పిడి ధనలక్ష్మీ



రాయచోటి.జనవరి27 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లాలోని వివిధ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకురాలు, మినీ అంగన్‌వాడీ కార్యకర్తల నియామకం కొరకు అర్హత కలిగిన అభ్యర్థులకు రెవెన్యూ డివిజన్‌ల వారిగా మౌఖిక పరీక్ష నిర్వహించబడునని ఐసిడిఎస్ పిడి ధనలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో వివిధ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో అంగన్‌వాడీ కార్యకర్తలు 48, సహాయకురాలు 109 మరియు మిని అంగన్‌వాడీ కార్యకర్తలు 11 పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. వీటి నియామకాలు కొరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించడం జరిగిందన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులకు రెవెన్యూ డివిజన్‌ల వారిగా దిగువ తెలిపిన తేదీలలో మౌఖిక పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. మదనపల్లి డివిజన్‌కు సంబందించి 31.01.2023వ తేదీ ఉదయం 10 గంటలకు సబ్‌కలెక్టర్ కార్యాలయం మదనపల్లి నందు హాజరుకావాలన్నారు. రాయచోటి డివిజన్‌కు సంబందించి 01.02.2023వ తేదీ ఉదయం 10 గంటలకు రెవెన్యూ డివిజన్ అధికారి వారి కార్యాలయమందు, రాజంపేట డివిజన్‌కు సంబందించి 01.02.2023వ తేదీ మద్యాహ్నం 2 గంటలకు సబ్‌కలెక్టర్ వారి కార్యాలయం రాజంపేట నందు హాజరుకావాలన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు వారి యొక్క రెవెన్యూ డివిజన్‌కు కేటాయించిన తేదీలలో మౌఖిక పరీక్షకు అన్ని ఒరిజనల్ సర్టిఫికేట్స్ తీసుకొని హాజరుకావాలన్నారు. ఒరిజనల్ సర్టిఫికేట్స్ లేని అభ్యర్థులను మౌఖిక పరీక్షకు అనుమతించబడదన్నారు.

## మినీ బ్రాందీ షాపులుగా మారుతున్న పల్లెటూర్లు

### అధికార పర్యవేక్షణ లోపించడమే కారణామా.. లేక తెలిసి ఊరుకున్నట్లా?

చిట్వేలి, జనవరి 27 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం బ్రాందీ వగైరా విక్రయించడం ప్రభుత్వ షాపులకు మాత్రమే పరిమితంగా ఉన్నా.. లోపల మాత్రం గుట్టుచప్పుడు కాకుండా ఈ అమ్మకం పల్లెటూర్లకు ప్రాకుతూ ఉంది. ప్రతినిత్యం చిట్వేలి నుంచి కొన్నిరకాల బ్రాండ్లు మందు కొనుగోలు చేసి బాటిల్ ధరను బట్టి ప్రతి బాటిల్‌పై 50 రూపాయల నుంచి 70, 150 రూపాయల దాకా ఆదాయాలు పొందుతూ దర్జాగా ప్రతినిత్యం విక్రయిస్తున్నారన్న గుసగుసలు వినపబడుతున్నాయి. ముఖ్యంగా ప్రధాన రహదారులు ఉన్న దుకాణాల్లో ఈ పద్ధతి విపరీతంగా ఉన్నదని స్థానికులు విమర్శిస్తున్నారు. రోజుకు పది బాటిల్ అమ్ముకున్నా వెయ్యి రూపాయలు ఆదాయం ఉంటుందన్న ఆశతో ఇలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని పలువురు తమ అభిప్రాయం వ్యక్తపరుస్తున్నారు. కాగా దారి మొదలు పోలీసు చెక్‌పోస్టుల పహారా ఉన్నప్పటికీ దీనిని గుర్తించకపోవడం ఏమిటని..? జనం ప్రశ్నిస్తున్నారు. కాగా ఎక్సైజ్ అధికారులు పల్లెల్లో జరుగుతున్న ఈ తంతును గుర్తించకపోవడం ఏమిటని..?? లేక తెలిసి ఊరుకుంటున్నారా..?. అని ప్రజలు ఎద్దేవా చేస్తున్నారు. ఇప్పటికైనా మేల్కొని ప్రధాన రహదారుల్లోను, పల్లెల్లోనూ జరుగుతున్న చీకటి వ్యాపారాన్ని చక్కదిద్దాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## మళ్లీ ఇన్‌చార్జీలే ..?






రాయచోటి.జనవరి27 ప్రభాతవార్త

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం( పి ఏ సి ఎస్) పర్సన్ ఇన్చార్జిల పదవీకాలం ఈ నెలాఖరుకు ముగియనున్నది ఇంకా నాలుగు రోజులు సమయం ఉండడంతో ఇప్పట్లో సహకార ఎన్నికలు జరిగే అవకాశాలు లేకపోవడంతో మళ్లీ మరో ఆరు నెలల పాటు పదవీ కాలాన్ని పొడిగించే అవకాశాలు ఉన్నట్లు సమాచారం సహకార సంఘాలకు తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని అన్ని రాష్ట్రాలను కేంద్రం ఆదేశించింది సహకార ఎన్నికల నిర్వహించేందుకు అధికారులతో ఓటర్ల జాబితాను కూడా సిద్ధం చేయించింది అయితే సహకార ఎన్నికలు నిర్వహిస్తే ప్రతికూల పరిస్థితులు ఉత్పన్నమైతే రానున్న సాధారణ ఎన్నికల్లో ప్రభావం ఉంటుందన్న భయం వైసీపీ నేతల్లో నెలకొంది దీంతో సహకార ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం వెనకడుగు వేస్తున్నట్లు తెలుస్తోంది ఏది ఏమైనా సహకార సంఘాలు మరోసారి ఇన్చార్జిల పాలనకు వెళ్ళనున్నాయి అత్యంత ప్రతిష్టాత్మకమైన జిల్లా సహకార బ్యాంక్ వ్యవసాయ సహకార పరపతి సంఘాలు గత ఐదేళ్లుగా పర్సన్ ఇన్చార్జిల పాలనలోనే కొనసాగుతున్నాయి వారి పదవీకాలం ఈ నెలాఖరుతో పూర్తి అవుతుంది పిఎసిఎస్ లో ఎన్నికలు ఈసారైనా జరుగుతాయా అన్నది ప్రశ్నాత్మకంగా మారింది గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు సకాలంలో సేవలు అందించాల్సిన సహకార సంఘాలకు ఎన్నికలు జరిపించకుండా పర్సన్ ఇంచార్జిలతో చేస్తుండడంతో సహకార స్ఫూర్తికే విఘాతం కలిగే ప్రమాదం ఉంటుందన్నారు అన్నమయ్య జిల్లాలోని వ్యవసాయ పరపతి సంఘాలు రైతులకు సక్రమంగా సేవలు అందించలేకపోతున్నాయి వీటికి 2013లో ఎన్నికల నిర్వహించారు 2018 జనవరి ఫిబ్రవరి నెలలో వీరి గడువు ముగిసింది అప్పటినుంచి ఆరు నెలల పాటు పదవీ కాలాన్ని పొడిచేస్తూ వస్తున్నారు ఐదు సంవత్సరాలపాటు డీసీసీబీ పిఎసిఎస్ లకు చైర్మన్ ల తో పాటు 12 మంది సభ్యులు ఉన్న పాలకవర్గాలు నడిచాయి 2018లో ఈ పాలకవర్గాల పదవీకాలం ముగిసింది డిసిసిబి చైర్మన్ 2013 నుంచి 2018 వరకు పనిచేశారు సాధారణంగా జడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికలు జరిగిన సమయంలోనే రెండు నెలల ముందు కానీ తర్వాత కానీ సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది 2021లో పంచాయతీలు ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరిగాయి పంచాయతీ సర్పంచులు ఎంపీటీసీ సభ్యులకు సంబంధించి అభ్యర్థులు ఎంపికతో పిఎసిఎస్ అభ్యర్థులు ఎంపిక గ్రామీణ ప్రాంతాలలో ముడిపడి ఉంటుంది పిఎసిఎస్ కు ఎన్నికల జరిపితే ఒక్కో సంఘంలో పాలకవర్గ సభ్యులుగా చైర్మన్ తో పాటు 12 మంది సభ్యులు ఉంటారు పిఎసిఎస్ లో ఏదైనా తీర్మానం చేయాలంటే ఎనిమిది మంది సభ్యుల ఆమోదం తెలిపితే సంబంధిత అంశం అమలులోకి వస్తుంది వైసీపీ అధికారంలోకి వచ్చాక పిఎసిఎస్ లో త్రీ మెన్ కమిటీలను నియమిస్తూ వస్తుంది ఒకరు పర్సన్ ఇన్చార్జిగా కాగా మరో ఇద్దరు సభ్యులతో పిఎసిఎస్ పాలకవర్గాలను ఆరు నెలల కుఏర్పాటు చేస్తున్నారు అది కూడా స్థానిక శాసనసభ్యులు సూచించిన వారికే పదవులు వరిస్తున్నాయి పిఎసిఎస్ లు డిసిసిబి పాలకవర్గాల పదవీకాలం ఐదు సంవత్సరాలు 2019 నుంచి ఈ పాలకవర్గాలను ప్రతి ఆరు నెలలకు ఒకసారి చొప్పున పదవీకాలం పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేస్తూ వస్తుంది పిఎసిఎస్ లో త్రీ మెన్ కమిటీల పదవీకాలం ఈ నెలాఖరుకు పూర్తి అవుతుంది డిసిసిబి పాలకవర్గం పదవీకాలం అదే తేదీతో ముగుస్తుంది. అయితే సహకార సంఘాలకు తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని అన్ని రాష్ట్రాలను కేంద్రం ఆదేశించింది సంఘాలను పూర్తిగా కంప్యూటర్వీకరించేందుకు నిధులు ఇస్తున్న కేంద్రం ఈ ఎన్నికలు నిర్వహించాలని షరతు పెట్టింది దీంతో రాష్ట్ర ప్రభుత్వం సహకార ఎన్నికలు నిర్వహించేందుకు గత ఏడాది నవంబర్ లో కసరత్తు ప్రారంభించింది ఇందులో భాగంగానే నియోజకవర్గ పరిధిలో గల సహకార సంఘాల సభ్యుల జాబితాలను అధికార పార్టీ నియోజకవర్గ సమన్వయకర్తలకు అందజేయాల్సిందిగా సహకార శాఖ ఆదేశించినట్టు తెలిసింది దీంతో ప్రజాప్రతినిధులను అధికారులు స్వయంగా కలిసి అందజేసినట్లు సమాచారం ఎన్నికల్లో విజయం సాధించేందుకు అనుకూలమైన వ్యక్తులను సభ్యులుగా చేర్పించుకోవాలని ఎమ్మెల్యేలు సమన్వయకర్తలకు వైసీపీ అధిష్టానం నుంచి ఆదేశాలు వచ్చినట్టు తెలిసింది అయితే ముందస్తు ఎన్నికలు వెళ్లే ఆలోచనలో ఉన్న ప్రభుత్వం సహకార ఎన్నికల విషయం పక్కన పెట్టినట్లు తెలిసింది ప్రస్తుతం గ్రామాల్లో వైసీపీకి అంత అనుకూల వాతావరణం లేదని ఈ పరిస్థితుల్లో సహకార ఎన్నికల నిర్వహిస్తే ఫలితాలు ఎలా వస్తాయో అని ఆ పార్టీకి చెందిన కొందరు నేతలు ఆందోళన చెందుతున్నట్లు సమాచారం ప్రస్తుతం ప్రజల్లో అంత సానుకూలత లేకపోవడంతో ఎన్నికలకు ఎల్లని పరిస్థితి నెలకొంది అన్న వాదన వినిపిస్తుంది ముందస్తు సాధారణ ఎన్నికలకు వెళ్లే అవకాశం ఉందన్న వాదనల నేపథ్యంలో ఇప్పట్లో సహకార సంఘం ఎన్నికలు నిర్వహించేందుకు సాహసం చేయలేకపోతుందని తెలుస్తుంది దీంతో మళ్లీ సహకార సంఘాల పర్సన్ ఇన్చార్జిల పదవీ కాలాన్ని మరో ఆరు నెలల పాటు పొడిగించే అవకాశాలు ఉన్నాయి.

## నందలూరు మండల రైల్వే సమస్యలు డిఆర్ఎం దృష్టికి

### మేడా విజయశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో డిఆర్‌ఎంను కలిసిన ఐకెపిఎస్ నాయకులు



డిఆర్‌ఎంకు వినతిపత్రం ఇస్తున్న ఐకెపిఎస్ నాయకులు

నందలూరు, జనవరి 27 ప్రభాతవార్త

రాజంపేట యువ నాయకులు మేడా విజయశేఖర్‌రెడ్డి నేతృత్వంలో ఐకెపిఎస్ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పార్టీల నాయకులు, ప్రజలు భారీ సంఖ్యలో శుక్రవారం రైల్వే సమస్యలపైన గుంతకల్‌లోని రైల్వేడివిజన్ మేనేజర్ వెంకటరెడ్డిని కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఐకెపిఎస్ నాయకులు డిఆర్‌ఎంకు వినతిపత్రం ఇచ్చి పలు అంశాలు ఆయనకు విన్నవించారు. ప్రస్తుతం నడుస్తున్న రైళ్లలో హరిప్రియ ఎక్స్‌ప్రెస్‌కు రిజర్వేషన్ టిక్కెట్లు నిలుపుదల చేశారని, దానివల్ల ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, వాటిపై చొరవ చూపాలని ఆయనను కోరారు. అలాగే కరోనాకు ముందు నందలూరులో నిలుస్తున్నటువంటి రైళ్లు తిరిగి పునరుద్ధరించాలని, అది కాని పక్షంలో చెన్నైకి, హైదరాబాదుకు వెళ్లే రెండు రైళ్లను అయినా నందలూరులో నిలుపుదల చేయాలని వారిని కోరారు. ప్రస్తుతం నందలూరులో రైల్వే క్రూ డ్రైవర్, గార్డులు ఉన్న క్రూని తొలగిస్తారన్న సంకేతాలు వస్తున్న నేపథ్యంలో ఇక్కడ ఉన్నటువంటి అన్నిశాఖలను తీసివేశారని, చివరికి ఉన్నది ఇదొక్కటేనని, దీనిని తీసివేస్తే నందలూరును నిర్మానుష్యమైపోతుందని, ఎంతో ఘనచరిత్ర కలిగిన నందలూరు రైల్వేకి నేడు బోసిపోవడం దారుణమని ఆయనకు వివరించారు. రైల్వేకి సంబంధించి 200 ఎకరాలకు పైగా స్థలం ఉందని, ఏదైనా చిన్న ఫ్యాక్టరి ఒకటి నిర్మిస్తే ప్రత్యక్షంగా, పరోక్షంగా అక్కడి ప్రజలకు మేలు చేసినవారవుతారని మేడా విజయశేఖర్‌రెడ్డి, ఐకెపిఎస్ నాయకులు మస్తానయ్య, విశ్వనాథ్‌లు డిఆర్‌ఎంకు విన్నవించుకొన్నారు. ఇందుకు స్పందించిన వెంకటరామిరెడ్డి డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ప్రశాంత్‌తో మాట్లాడి రెండు మూడు రోజుల్లో టిక్కెట్ రిజర్వేషన్‌కు అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. రైళ్ల నిలుపుదల, క్రూ, రైల్వే ఫ్యాక్టరీలు అనే అంశం మా పరిధిలో లేవని, అయినా ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకుపోతామని చెప్పారు. అనంతరం విజయశేఖర్‌రెడ్డి ఈ విషయంపై త్వరలోనే ఢిల్లీకి వెళ్లి కేంద్ర రైల్వేమంత్రిని కలిసి సమస్యలను విన్నవించుకొంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపిఎస్ నాయకులు మహేష్, అరిగె సుబ్రమణ్యం, ధనుంజయ్యనాయుడు, పల్ల గ్రీష్మంత్‌రెడ్డి, మోడపోతల రాము, తాటి సుబ్బరాయుడు, జుల్ఫీ, డేవిడ్, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## దశాబ్దాలు గడుస్తున్నా వీడని కులవివక్ష

మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధరణీకుమార్

పీలేరు, జనవరి 27 ప్రభాతవార్తః



దశాబ్దాలు గడుస్తున్నా అంబేద్కర్ కన్న కలలు నెరవేరకపోవడమే కాకుండా ఆయన రాసిన రాజ్యాంగాన్ని అవమాన పరిచే విధంగా కొంతమంది అంబేద్కర్‌తో పాటు దళితులను హీనంగా అవమానిస్తూ కులవివక్షత చూపుతున్నారని రాష్ట్ర మాలమహానాడు కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణీకుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ జనవరి 26గణతంత్ర దినోత్స వాన్ని పురస్కరించు కుని పీలేరులో పలు ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలలో అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టకుండానే గణతంత్ర దినోత్స వ వేడుకలు జరుపుకోవడం సిగ్గుచేటని ఆయన తెలిపారు. దాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక అంబేద్కర్ కూడలిలో మాల మహానాడు రాయలసీమ కార్యదర్శి నగిరి మడుగు సుభాష్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశామని తెలిపారు. కార్య క్రమంలో వెంకటరామయ్య, మేము సైతం వ్యవస్థాపకులు షేక్‌షాహిన్‌షా, మాల మహానాడు కార్యదర్శి హరిబాబు, కోశాధి కారి బాలగంగాధర్, జనార్ధన్, ఆనంద్, రవీంద్రబాబు, ప్రసాద్, పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య ఉద్యమానికి దిశ, దశ నిర్దేశించింది పత్రికలే

ఎస్వీయూ విశ్రాంతాచార్యులు మేడిపల్లె రవికుమార్

పీలేరు, జనవరి 27 ప్రభాతవార్తః



సుదీర్ఘకాలం సాగిన భారత స్వాతం త్ర్య ఉద్యమానికి దశ దిశ నిర్దేశించిన జాతీయ ఉద్యమకారుల ఏకీకరణ చేసింది ఆనాటి పత్రికలేనని వెంకటేశ్వర యూని వర్శిటీ తెలుగుశాఖ విశ్రాంత ఉపాధ్యా యులు మేడిపల్లె రవికుమార్ పేర్కొ న్నా రు. శుక్రవారం ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషియల్ రీసెర్చ్ (ఐసీఎస్ఎస్ఆర్) సౌజన్యంతో సంజయ్‌గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన భారత స్వాతం త్ర్య ఉద్యమంలో తెలుగు పత్రికలు జర్నలిజం పాత్ర అనే అంశంపై జరుగుతున్న రెండు రోజుల జాతీయ సదస్సు ప్రారంభోత్స వంలో ఆయన కీలక ఉపన్యాసం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని విభిన్న ప్రాంతాల్లో విభిన్న రూపాల్లో జరుగుతున్న స్వాతంత్ర్య పోరాటానికి జాతీయ ఉద్యమ రూపు లిచ్చి ఉద్యమ లక్ష్యం పక్కదారి పట్టకుండా దిశ దశ నిర్దేశ్యం చేసింది, చేస్తున్నది పత్రికలేనన్నారు. దేశం కోసం ఆవిర్భవించిన పత్రికలలో పనిచేసిన జర్నలిస్టులు తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా బ్రిటీషు నిర్బంధాల నడుమ ఉద్యమ గమనాన్ని స్థితిగతులను ప్రజలకు నిర్భయంగా తెలియజేశారన్నారు. కార్యక్రమం లో శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయ ఆంగ్ల శాఖ అధ్యక్షురాలు ఆచార్య హరిపద్మరాణి, కుప్పంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనారా యణ, ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగుశాఖ సహాయచార్యులు డాక్టర్ రఘు, విశ్రాంత అధ్యాపకులు డాక్టర్ సమరం రామచంద్రారెడ్డి, విశ్వనాథం, సదస్సు సమన్వయకర్త పీలేరు డిగ్రీ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు కరణం శ్రీని వాసులురెడ్డితో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి సదస్సుకు హాజ్రైన ఏపీజీసీ డీఏ అధ్యక్షులు నరసింహులు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుధా కర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ శివరామిరెడ్డి, రామకష్ణ, హరిప్రసాద్ పాల్గొన్నారు.

## ఘనంగా ఎలక్ట్రీషియన్ డే

పీలేరు, జనవరి 27 ప్రభాతవార్తః



పట్టణంలోని బహుజన సంక్షేమ సంఘం కార్యాలయంలో బహుజన బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ జిల్లా అధ్య క్షులు బలరాం ఆధ్వర్యంలో శనివారం ఎలక్ట్రీషియన్ డేను ఘనంగా నిర్వహిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ థామస్‌ఆల్వా ఎడిసన్ బల్బ్‌ను కనుగొన్న రోజును ప్రతి సంవత్స రం ఎలక్ట్రీషియన్ డే గా నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వం ఎలక్ట్రీషియన్‌కు గతంలో మాదిరిగా టూల్‌కిట్స్ అందజేయాలని భవననిర్మాణ కార్మికుల బోర్డు నుంచి అర్హులైన కార్మికులందరికి సంక్షేమ పథకాలు గతంలో వలె అందించాలన్నారు. కార్యక్రమంలో అఫీజుల్లా, ప్రభాకర్ రాజు, రసూల్, నఫీస్, మహబూబ్, రాజేంద్రప్రసాద్, రవి. లక్ష్మయ్య, రహంతుల్లా, శ్రీరాములు, సయ్యద్‌బాషా, కమలుథీన్, సమీర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## శ్రీకష్ణ దేవరాయల విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండు

పీలేరు, జనవరి 27 ప్రభాతవార్తః



శ్రీకష్ణ దేవరాయల జయంతి సంద ర్భంగా పీలేరు పట్టణ పురవీధులలో బలిజ కుల వేదిక ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా బలిజల ఐక్యత వర్ధిల్లాలి, జైకష్ణదేవరాయ అని నినాదాలు చేశారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దారుకు, ఎంపీడీఓకు పట్టణంలోని ఎల్లమంద క్రాస్‌లో శ్రీకష్ణదేవరాయలు విగ్రహం ఏర్పాటు చేయాలని వినతిపత్రం సమర్పిం చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకష్ణదేవరాయలు అతి చిన్న వయ స్సులో విజయనగర సింహాసనాన్ని అధిష్టించారు. ప్రస్తుత ప్రభుత్వాలు శ్రీకష్ణదే వ రాయలను ఆదర్శంగా తీసుకుని పరిపాలించాల్సి న అవసరం ఉందన్నారు. కార్య క్రమంలో డి.వి.రమణ, అలియాస్ పెద్దోడు, సుధాకర్‌రాయల్, రామచంద్ర, రమేష్, వినోద్, శివ, వెంకటాచలపతి, ఫణి, మునిబాబు, పవన్, రాజన్న, రాజు, నాగరాజు, భారీ సంఖ్యలో బలిజ కులస్తులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన సివిల్ సప్లైస్ డైరెక్టరు

పులివెందుల రూరల్, జనవరి 27, ప్రభాతవార్త :

పులివెందులలో శుక్రవారం జరిగిన వివాహ వేడుకలో నూతన వధూవరులను సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి ఆశీర్వదించారు. ఎస్‌సిఎస్ఆర్ కల్యాణ మండపంలో పెద్దమల్లు సుభద్ర, గంగాధర్‌రెడ్డిల కుమార్తె శిరీష, భరత్‌కుమార్‌రెడ్డిల వివాహ వేడుక వైభవంగా నిర్వహించారు.

## రోడ్డు భద్రతా వారోత్సవాలు

పీలేరు, జనవరి 27 ప్రభాతవార్తః



స్థానిక ఆర్టీసీ గ్యారేజీ నందు జన వరి 27 నుంచి ఫిబ్రవరి 2 వ తేదీ వరకు రోడ్డు భద్రతా వారోత్స వాలు నిర్వహిస్తామన్నారు. అందులో భాగంగా శనివారం డిపో మేనేజరు బండ్ల కుమార్ అధ క్షతన గ్యారేజీలో ఏర్పాటు చేసిన సమావేశానికి అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ విజయకుమారి విచ్చేశారు. ఈసందర్భంగా అసిస్టెంట్ ఎంవిఐ మాట్లా డుతూ డ్రైవింగ్ మెయిం టెనెన్సు సిబ్బందిని ఉద్దేశించిన స్టీరింగ్ బ్రేకులు మంచి కండీషన్‌లో ఉంచాలని డ్రైవరు సోదరులు బస్సు ను ఏకాగ్రతతో నడపాలని, డ్రైవింగ్ సమయాలలో సెల్‌ఫోన్ వాడరాదన్నారు. తెలి పారు. డ్రైవరు సోదరులు పైవిషయాలను గుర్తుంచుకుని ప్రమాదాలు జరగకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో గ్యారేజీ ఇన్‌చార్జి హరి నాధ్ రెడ్డి, ట్రాఫిక్ ఇన్‌చార్జి ధనుంజయ, సుధాకర్‌నాయక్, రెడ్డెప్ప, జనార్ధన్ అసోసియేషన్

## ఎలక్ట్రీషియన్స్ డే రోజున హుండీల వితరణ

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 27, ప్రభాతవార్త



మేధావి అంటే ఒక శాతం ప్రేరణ, తొంబై శాతం పరిశ్రమ అనే నానుడికి నిలువెత్తు నిదర్శనమైన మహా శాస్త్రవేత్త థామస్ అల్వా ఎడిసన్ విద్యుత్ బల్బ్ ను ఆవిష్కరించిన జనవరి 27 వ తేదీని ఎలక్ట్రీషియన్స్ డేగా ప్రపంచమంతా జరుపుకుంటున్నా ప్రభుత్వాలు మాత్రం గుర్తించనందుకు ఒకింత బాధగా వున్నా మనం మాత్రం యీ సందర్భాన్ని పురష్కరించుకుని ప్రొద్దుటూరు పట్టణంలో ప్రైవేట్ విద్యుత్ కార్మికుల సంక్షేమ నిధి హుండీలను స్థానిక ఎలక్ట్రికల్ షాపులకు వితరణ చేసి, వీటిద్వారా సేకరింపబడిన సొమ్మును తమ ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రమాదాలకు ఎదురీదుతూ రాత్రింబవళ్ళు శ్రమిస్తున్న సోదర ప్రైవేట్ విద్యుత్ కార్మికులను ఆర్థికంగా కొంతైనా ఆదుకునే ప్రయత్నంలో భాగంగా ఆంధ్రరాష్ట్ర ఎలక్ట్రికల్ వర్కర్స్ అండ్ కాంట్రాక్టర్స్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో చేయి చేయి కలుపుదాం చేతనైన సహాయం చేద్దాం అనే నినాదంతో స్థానిక వెంగళరెడ్డిపేటలోని ఎలక్ట్రికల్ దుకాణ సముదాయంలో చేపట్టిన యీ కార్యక్రమాన్ని ఆంధ్రరాష్ట్ర ఎలక్ట్రికల్ వర్కర్స్ అండ్ కాంట్రాక్టర్స్ ట్రేడ్ యూనియన్ వ్యవస్థాపకులు ఎక్కలూరు ఆంజనేయులు, గోమేధికమ్ సుదర్శన్, సుంకర వేణుగోపాల్, మాలెపాటి లక్ష్మీనారాయణ, జమాల్ బాష, తిరుపతయ్య, శివ కుమార్, కృష్ణ, మడూరు మణి, ఓసూరు కోదండరాముడు, మజ్జారి శంకర నారాయణ, షేక్ హాజీబాషబి దుకాణుదారులు ప్రైవేట్ విద్యుత్ కార్మికులు ఆకాంక్షించి ప్రైవేట్ విద్యుత్ కార్మికుల సంక్షేమం కోసం తమవంతు కూడా పూర్తి సహాయసహకారాలు అందిస్తామని తెలిపారు.

## ప్రైవేట్ ఎలక్ట్రిషన్ వర్కర్లకు ప్రభుత్వం సహకరిస్తుంది

కడప కార్పొరేషన్, జనవరి 27, ప్రభాతవార్త:



ఆవిష్కరణలతో ప్రపంచాన్ని మరింత వెలుతురులు నింపడంలో ఎలక్ట్రిషియన్ లది కీలక పాత్ర అని ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా, వైకాపా రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్‌లు అన్నారు. ప్రతి ఎలక్ట్రిక్ పొదుపు చేసుకోవడం అలవరుచు కోవాలని సలహా ఇచ్చారు. ప్రైవేట్ ఎలక్ట్రీషియన్స్ వర్కర్స్ అసోసియేన్ జిల్లా అధ్యక్షులు పవర్ అల్తాఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం కడప నగరంలోని నూర్జహాన్ ఫంక్షన్ హాలులో జిల్లా ఎలక్ట్రీషియన్స్ డే నిర్వహిం చారు. మంత్రి అంజాద్‌బాషా రూ.50వేలు చెక్‌ను ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసి యేషన్‌కు వితరణ అందించారు. వైకాపా నాయకులు అఫ్జల్‌ఖాన్ రూ.25వేలు, హఫీజుల్లా రూ.15 వేలు, డా.సొహైల్ అహ్మద్ రూ.5వేలు వితరణ అందించారు. ఈ సందర్భంగా మంత్రి అంజాద్‌బాషా, అఫ్జల్‌ఖాన్ మాట్లాడుతూ ఎలక్ట్రీషియన్లు తమ వృత్తిలో వృత్తికి న్యాయం చేస్తున్నారన్నారు. ప్రైవేటు ఎలక్ట్రీ షియన్ వర్కర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నగర గౌరవా ధ్యక్షులు పవర్ అల్తాఫ్ మాట్లాడుతూ ఎలక్ట్రీషియన్లు, ప్లంబింగ్ వర్కర్ల ఆతత్మీయ సమ్మేళన సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం లక్కీ డిప్ ద్వారా ఎలక్ట్రీషి యన్లకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో నాయకులు మార్కెట్ కమిటీ డిప్యూటీ ఛైర్మన్ మియా, వైకాపా నేతలు కాల్‌టెక్స్ హఫీజుల్లా, డా.సొహై ల్ అహ్మద్, ప్రైవేట్ ఎలక్ట్రీషన్ వర్కర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పవర్ అల్తాఫ్, నగర అధ్యక్షుడు నరేంద్రకుమార్, చిట్టి, అసోసియేషన్ నాయ కులు నాగేశ్వరరావు, మల్లికార్జునశర్మ, మహబూబ్ షరీఫ్, వెంకటసుబ్బయ్య, కార్యవర్గ సభ్యులు, సుమారు 1500 మంది ప్రైవేటు కలక్ట్రీషియన్లు, వర్కర్లు పాల్గొన్నారు.

## సీబీఎస్ఈ సిలబస్ పేరుతో నడిపిస్తున్న స్కూలు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

పీలేరు, జనవరి 27 ప్రభాతవార్తః



ఎటువంటి అనుమతి లేకుండా సీబీ ఎస్ఈ సిలబస్ పేరుతో నడిపిస్తున్న స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసు కోవాలని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల అమతతేజ డిమాండు చేశా రు. శుక్రవారం మదనపల్లె జిల్లా విద్యా శాఖ అధికారి కార్యాలయం ఎదుట పీలేరు నాలుగు రోడ్ల కూడలిలో ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈసంద ర్భంగా రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు సంపత్‌కుమార్ మాట్లాడుతూ స్కూలు నడుపుతున్న భవనం 110 సంవత్సరాలకు పైబడి ఉంద ని, ప్రభుత్వ నియమాలకు అనుమతి లేకుండా స్టేట్ సిలబస్ నడుపుతుం డటం చట్టవిరుద్ధమని ఆయన అన్నారు. పాఠశాలలు, పుస్తకాలకు రూ.10వేలు నుంచి రూ.15వేలు వరకు వసూలు చేస్తుండటం సీబీఎస్ఈ పేరుతో తల్లిదండ్రులను ప్రజలను మభ్యపెట్టి ఫీజులు రూ.60వేలు నుంచి రూ.90వేలు వరకు వసూలు చేయడం ఎంతవరకు సమంజసమని ఈవిషయంపై ఫిర్యాదు చేసేందుకు అనేకమార్లు డీవైఈఓను సంప్రదించేందుకు ప్రయత్నించగా అందుబాటులో లేనని సమాధానం తప్ప, మరో మాట తెలపడం లేదని వారు విమర్శించారు.

## భూరీసర్వేని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

వీరబల్లి.జనవరి27 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూరీ సర్వేని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ డైరెక్టర్ వైసిపి నాయకులు కల్లూరి రామక్రిష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలో సోమ వారం పంచాయతీలో సచివాలయం దగ్గర భూరీసర్వే అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న ప్రవేశబెట్టిన ఈ కార్యక్రమం రైతులకు మంచి అవకాశమన్నారు. తమ భూములు సమస్యలను పరిష్కరిం చుకోవడానికి ఇది మంచి పద్ధతని తెలిపారు. మీ భూమి దగ్గరికే రెవెన్యూ అధికారులు వచ్చి రికార్డులు పరిశీలించి సర్వే చేసి భూమిని గుర్తించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రెవెన్యూ అధికారులకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ గోపి, విఆర్‌వోలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వంశీకృష్ణకు జనసేన నేత మలిశెట్టి చేయూత

రాజంపేట అర్బన్, జనవరి 27 ప్రభాతవార్త



జాతీయ కరాటే పోటీల్లో ప్రతిభ చూపిన వంశీకృష్ణకు జనసేనపార్టీ అసెంబ్లి ఇన్‌ఛార్జి మలిశెట్టి వెంకటరమణ ఆర్థిక చేయూతనిచ్చారు. వెంకటరమణ ఆదేశాల మేరకు జాతీయ స్థాయి కరాటే పోటీల్లో బంగారు పతకం సాధించిన వంశీకృష్ణకు జనసేన నేతలు 10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. జ్ఞాపికను కూడ అందించారు. కార్యక్రమంలో జనసేన నేతలు రాకాల రామయ్య, పోలిశెట్టి శ్రీనివాసులు, వాసు, ఆచారి, వెంకటయ్య, హరి, శంకరయ్య పాల్గొన్నారు.

## వేంపల్లెలో ఎలక్ట్రీషియన్ డే

వేంపల్లె, జనవరి 27, ప్రభాతవార్త :



వేంపల్లెలో శుక్రవారం ఎలక్ట్రీషియన్ డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వేంపల్లె సీఐ వెంకటేశ్వర్లును ఎలక్ట్రీషియ న్లు ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లా డుతూ విద్యుత్ బల్బును కనుగొన్న థామస్ ఆల్వా ఎడిషన్‌ను గుర్తు చేసుకుంటూ ఎలక్ట్రీషి యన్ డే నిర్వహించడం సంతోషించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు మునికుమార్, గౌరవాధ్యక్షుడు అబ్దుల్ హకీం, ప్రధాన కార్యదర్శి మహమ్మద్‌గౌస్, సహాయ కార్యదర్శులు యస్థాన్, బాబాఫకృద్దీన్, కోశాధికారి బాబాఫకృద్దీన్, జిలాన్‌బాషా, రాజు, ధనుంజయ, నాగిరెడ్డి, అల్లాబకాష్, ముబారక్, రమేష్, షబ్బీర్ పాల్గొన్నారు.

## కాలం చెల్లిన పురుగు మందులు ఉండకూడదు



ముద్దనూరు, జనవరి27 ప్రభాతవార్త

కాలం చెల్లిన పురుగు మందులు ఎట్టి పరిస్థితుల్లో, దుకాణలలో ఉండకూడదని, అలా ఉంచితే వారి పైన చట్ట పరమైన చర్యలు తప్పవని, ముద్దనూరు వ్యవసాయ అధికారి వెంకటక్రిష్ణారెడ్డి తెలిపారు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల దుకాణాలను ఆయన ఆకస్మికముగా తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. కాలం చెల్లిన పురుగు మందులతో పాటు, కాలం చెల్లిన ఎరువులను గాని, కాలం చెల్లిన విత్తనాలను గాని దుకాణాల లో ఉండకూడదని అలా ఉన్న ట్లు తనిఖీ లో గుర్తిస్తే వారి పైన కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల అమ్మకాలలో ఆయా డీలర్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. రిజిస్టర్ లలో రాసి ఉంచిన నిలువ వివరాలకు, గోడౌన్ లో ఉండే నిలువ వివరాలు సరిపోవాలని లేని పరిస్థితుల్లో చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. దుకాణాలలో ధరల పట్టిక కచ్చితంగా ఉండాలన్నరు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం అమ్మకాలు జరపాలన్నారు. అలాకాకుండా ఎవరైనా నిబంధనలు అతిక్రమించి వ్యాపారం కొనసాగించున్నట్లైతే చట్ట పరమైన చర్యలకు బాద్యులౌతారని, చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల ను అమ్మే డీలర్లు జాగ్రత్తలు తీసుకోని, ఎలాంటి అక్రమాలకు పాల్పడకుండా నియమ నిబంధన ల ప్రకారము వ్యాపారం చేసుకోవాలని తెలిపారు.

## జిఓ నెంబర్ 1 రద్దుచేయాలని సిపిఐ నిరసన

మదనపల్లె, జనవరి 27 ప్రభాతవార్త :

ప్రజల స్వేచ్ఛను కాలరాసే జీఓ నెంబర్ 1ను వెంటనే రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు క్రిష్ణప్ప, సాంబశివ నిరసన తెలి పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు భారత రాజ్యాంగ గణతంత్ర దినోత్స వం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి రాజ్యాంగాన్ని పరిరక్షిం చా లని నినాదాలు చేశారు. రాజ్యాంగ హక్కులు ఉల్లంగిస్తున్నారని, నిర్బంధ పాలన కొనసాగిస్తున్నారన్నారు. ప్రజా స్వామ్యంలో నిరసన తెలిపడం హక్కుని దాన్ని కాలరాయడానికి జిఓనెంబర్ 1ను ముఖ్యమంత్రి తీసుకు వస్తున్నట్లు తెలిపారు. జీఓనెంబర్ 1ను రద్దు చేయకుంటే అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, దేవ, తిరుమల, గోపాల్, ఓబులేసు, వెంకటరెడ్డి, మౌళాలి పాల్గొన్నారు.

## ఘనంగా అమ్మవారి గ్రామోత్సవం

మైదుకూరు, జనవరి 27 ప్రభాతవార్త :

మైదుకూరు వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో ఆర్యవైశ్య సభ అధ్యక్షుడు సూరిశెట్టి ప్రసాద్ గుప్తా ఆధ్వర్యంలో శుక్రవారం హంపి పీఠాధిపతి శ్రీ విరూపాక్ష విద్యారణ్య స్వామి చేత108 కలశాలతో విశేష నదుల ఆవాహనం, కలశ ఉద్వాసన, కుంభాభిషేక మహోత్సవం రంగ రంగ వైభవంగా జరిగింది. మైదుకూరు వాసవి మాత, వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానము 25 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఈనెల 22 నుంచి 27వ తేదీ వరకు మహా కుంభావిశేక మహోత్సవాలు ఆర్యవైశ్య సభ అధ్యక్షుడు సూరిశెట్టి ప్రసాద్ గుప్తా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హంపి పీఠాధిపతులు శ్రీ విరూపాక్ష విద్యారణ్య స్వామి వారి చేతుల మీదుగా మహా కుంభాభిషేకము, మహా పూర్ణాహుతి కార్యక్రమాలు జరిగాయి. చండీ హోమం నిర్వహించారు . స్వామి భక్తులను వుద్దేశించి మాట్లాడుతూ చండీ హోమం యొక్క విశిష్టతను వివరించారు.చండీ హోమం చేయడం వలన ఆరోగ్యము, ఐశ్వర్యము, లక్ష్మీ ప్రాప్తి, సుమంగళి ప్రాప్తి కలుగుతుందని తెలిపారు. 12 సంవత్సరాలకు ఒకసారి దేవాలయాల కు కుంబాభిషేకాలను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ కమిటీ సభ్యులు సునీల్ ,యలవలి హరి ,మిట్టా సురేష్ బాబు ,ఎలిశెట్టి గురు ప్రసాద్ ,దొంతు వెంకటసుబ్బయ్య ,పెండేకంటి మరియు మైదుకూరు చుట్టుపక్కల గ్రామాల నుంచి ఆర్యవైశ్యులు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

## ప్రజాసమస్యలను పరిష్కారం చేస్తా

ఎమ్మెల్యే రాచమల్లు

రాజుపాళెం, జనవరి27, ప్రభాతవార్త.



ప్రజాసమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తానని స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి అన్నారు. మండల కేంద్రం రాజుపాలెం గ్రామంలో శుక్రవారం గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం రెండవరోజు వైసిపి నాయకులు ఇంద్రసేనారెడ్డి, సర్పంచ్ సాజియా ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా హాజరైన రాచమల్లు గడపగడపకు వెళ్ళి ప్రజా సమస్యలను తెలుసకొంటూ వారికి అందిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తూ ముందుకు సాగారు.ఆయన దృషికి వచ్చి సమస్య లను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బూతూరు వెంకటరామిరెడ్డి, ప్రతాపరెడ్డి, గౌసియా, జడ్‌పిటిసి సభ్యురాలు అంజనీకుమారి, రాజా రామ్మోహన్‌రెడ్డి,కాకర్ల నాగేశేషారెడ్డి, సూర్యనారాయణరెడ్డి, జ్ఞానానందు, మధుసూధన్‌రెడ్డి,రంగారెడ్డి,యంపిడిఓ సయ్యద్‌హున్నీసా,డిప్యూటి తాసిల్దార సాయి, ఓపిఓ గంగయ్య, ఏఇ. రామ్మోహన్‌రెడ్డి, ఇతర మండల, గ్రామస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ గౌనకాలజిస్ట్‌గా డా.జీనత్ బేగం

రాయచోటి రూరల్, జనవరి 27, ప్రభాతవార్త:



రాయచోటి ఏరియా హాస్పిటల్‌లో గైనకాలజిస్ట్‌గా పని చేస్తున్న డా.ఎస్. జీనత్ బబేగం అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అన్నమయ్య జిల్లా కలెక్టర్ పీఎస్ గిరీష చేతుల మీదుగా ఉత్తమ గైనకాలజిస్ట్‌గా అవార్డు అందుకున్నారు. డా.జనత్ బేగం రాయచోటి ఏరియా ఆసుపత్రిలో గత కొన్ని సంవత్స రాలుగా తమ విధుల పట్ల అంకిత భావంతో పని చేస్తూ ప్రజలకు సేవలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. మాతృ మరణాల నియంత్రణ కమిటీలోనూ ఆమె విశిష్ట సేవలు అందించారు. అన్నమయ్య జిల్లా డీఎంహెచ్‌వో కార్యాలయం లో గణతంత్ర దినోత్స వం రోజున ఆమెకు డీఎంహెచ్‌ఓ డా.కొండయ్య, సిబ్బంది ఆమెను ఘనంగా సన్మానించారు.

## యువగళం తొలి అడుగులో పాల్గొన్న పుత్తా

కమలాపురం, జనవరి 27, ప్రభాతవార్త:



తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాద యాత్ర శుక్రవారం కుప్పంలో ఆరంభ మైంది. ఈ సందర్భంగా నిర్వహించిన సభలోనూ, పాదయాత్రలోనూ రాష్ట్ర ఉపా ధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి యువ నాయకులు పుత్తా లక్ష్మీరెడ్డిలు తమ అనుచరులతో భారీగా తరలి వెళ్లి పాద యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లో ఎండగట్టేలా జాతీయ కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరుతో 4000 కి.మీ 400 రోజుల పాటు పాదయాత్ర కొనసాగుతుందని మొదటి అడుగులో ఇసుకేస్తే రాలనంత జనం హాజరయ్యారని పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

## పాదయాత్రను జయప్రదం చేయండి

-రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి వెంకటశివారెడ్డి

గాలివీడు.జనవరి27 ప్రభాతవార్త



ఈనెల 29వ తేదీన గాలివీడు నుంచి ఇడుపులపాయ వరకు 2రోజులు పాటు సాగే పాదయాత్రను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి వెంకటశివారెడ్డి కోరారు. శుక్రవారం పాత్రికేయులతో మాట్లాడుతూ జనవరి 29వ తేదీ ఆదివారం వెలిగల్లు జలాశయం వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి పాదయాత్రను ప్రారంభించ నున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ పాదయాత్రలో వైఎస్సార్‌సిపి శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ పాదయాత్ర గాలి వీడు నుంచి నూలివీడు, తలముడిపి, చక్రాయపేట, గండి క్షేత్రం మీదుగా 30వ తేదీ సోమవారం ఇడుపులపాయకు చేరుకుని వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళు లర్పించనున్నట్లు తెలిపారు. వెలిగల్లు జలాశయం నిర్మాణంతో సాగు నీరు, త్రాగు నీరు అందించిన వైఎస్సార్‌ను స్మరించుకుంటూ ఈ పాదయాత్రను చేస్తున్నట్లు స్పష్టం చేశారు.

# దృశ్యకావ్యంలా అకట్టుకొన్న అంబేద్కర్ నాటిక

## కళాకారులను సన్మానించిన సిఐ మురళీక్రిష్ణ

మదనపల్లె, జనవరి 27 ప్రభాతవార్త:



భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక సిఎస్ఐ జేసిఎం పంక్షన్‌హాలులో భారతీయ అంబేద్కర్ సేన (బాస్) ఏర్పాటు చేసిన రిపబ్లిక్‌డే సంబరాలు గురువారం ఘనంగా జరిగాయి. రెండవ పట్టణ సిఐ మురళీక్రిష్ణ ఈ సంబరాలకు ముఖ్యఅతిధిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. కళాకారులు ప్రదర్శించిన వివిధ కళారూపాలు, నేతల ప్రసంగాలతో ఎంతో వేడుకగా ఈసంబరాలు జరిగాయి. ఈ సందర్భంగా అంబేద్కర్ జీవిత చరిత్రపై హైదరాబాదుకు చెందిన అభ్యుదయ ఆర్ట్స్ అకాడమి కళాకారులు ప్రదర్శించిన సంఘం శరణం గచ్ఛామి అనే నృత్య గేయనాటిక అద్యాంతం ఉత్కంఠ భరితంగా స్పూర్తిదాయకంగా సాగింది. అత్యాధునిక, సాంకేతిక, పరిజ్ఞానంతో సినిమాను తలపించేలా రూపొందించిన ఈనాటిక ప్రేక్ష కులను ఆకట్టుకొంది. ఈ సందర్భంగా సిఐ మురళీక్రిష్ణ మాట్లాడుతూ అంబేద్కర్ బాల్యం, విద్యాభ్యాసం, వైవాహిక జీవితం కుటుంబం కష్టాలు కన్నీళ్ళు పోరా టాలు, అరాటాలతో పాటు ఆయన దేశం కోసం కన్నకలల్ని, దేశాభివృద్ధి కోసం రూపొందించిన ప్రణాళికలను అద్భుతంగా ఆవిష్కరిస్తూ ఒక దృశ్యకావ్యంలా అంబేద్కర్ నాటికను కళాకారులు ప్రదర్శించడం మంత్ర ముగ్దున్ని చేసిందని అన్నారు. అనంతరం బాస్ ప్రతినిధులు సిఐ మురళీక్రిష్ణను శాలువలతో ఘనంగా సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు. వేడుకల్లో సహాయ సాంగీక సంక్షేమ అధికారి శ్రీరాములనాయక్, మాజీ ఎంఈఓ ప్రజాకవి రెడ్డప్ప, మాలమహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి యమలా సుదర్శనం, రిటైర్డ్ డిప్యూటి జైలర్ లక్ష్మినారాయణ, బిటికళాశాల కరస్పాండెంట్ వైఎస్.మునిరత్నం, జివిఎస్ సంస్థ ఛైర్మెన్ రాంబాబు, ఎస్‌బిఐ రిటైర్డుచీఫ్ మేనేజర్ మునివెంకటతప్ప, సత్యసాయి జిల్లా డివిఎంసి సభ్యులు ఆరుద్ర శ్రీనివాస్, బార్ అసోసి యేషన్ అధ్యక్షులు డివి. రమణ, ఏపి మాస్ ఏపిఓ డాక్టర్ గంగాధర్, రమణ, రెడ్డప్ప, గిరిబావు, కెవి. రత్నం, రవిశంకర్, రెడ్డిప్రసాద్, రమణ, మలేష్, శ్రీనివాసులు, ప్రజాసంఘాల నాయకులు, విద్యారులు, ప్రజలు పాల్గొన్నారు.

# హమాలీలకు పెంచిన కూలి అమలు చేయాలి

మదనపల్లె, జనవరి 27 ప్రభాతవార్త :



పట్టణంలోని పౌరసరఫరాల గోదాముల్లో లోడింగ్ అన్‌లోడింగ్ చేస్తున్న సివిల్‌సప్లై హమాలీలకు పెంచిన కూలి రేట్లు అమలు చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, దేవలు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా వారు శుక్రవారం మాట్లాడుతూ సివిల్‌సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపుమేరకు స్థానిక సివిల్ సప్లై పాయింట్ వద్ద చెవిలో పూలు పెట్టుకొని వినూత్నంగా నిరసన తెలిపారు. 2021 డిసెంబర్ నాటికి అగ్రిమెంటు అయిపోయిందని నూతనంగా కూలీరేట్లు పెంచి తిరిగి అగ్రిమెంటు చేయాలని కోరుతూ ఆందోళనలు చేశారు. అంతేకాకుండా హమాలీలను నాలగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, పెంచిన అరియర్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వీరాంజనేయులు, నరసింహులు, అయూబ్, రఫి, మధు, కుమార్, భక్షూ, దిలీఫ్, ఆనంద్, జగదీష్ పాల్గొన్నారు.

# హార్సిలీహిల్స్‌తో జమునకు అనుబంధం

మదనపల్లె, జనవరి 27 ప్రభాతవార్త :



ప్రముఖ వేసవి విడిదైన హార్సిలీహిల్స్ తో సీనియర్ నటి జమునకు వడదీయరాని బంధం ఉంది. తెలుగు చలన చరిత్ర రంగంలో నందమూరి తారక రామారావు, అక్కినేని నాగేశ్వర్‌రావు, ఎస్‌వి.రంగారావు వంటి సీనియర్ నటులతో నటించిన జమున వృద్ధాప్యం కారణంగా శుక్రవారం మృతి చెందిన విషయం తెలిసిందే. తెలుగు, తమిళం, కన్నడ బాషల్లో వందలాది చిత్రాల్లో నటించి ప్రేక్షకులను ఆకట్టుకున్న జమున మృతి ప్రక్షకులను తీవ్ర దిగ్బ్రాంతికి గురిచేసింది. 1960-1980 మద్యకాలంలో హార్సిలీహిల్స్‌కు నిత్యం వస్తుండే వారు. వేసవిలో ప్రతి ఏటా వస్తుండడంతో జమున సొంతంగా విశ్రాంతి భవ నాన్ని ఆమె పేరుతో విశ్రాంతి భవనం ఉంది. జమున మృతి చెందడంతో హార్సిలీహిల్స్‌లో ఉన్న నాటి తీపి జ్ఞాపకాలను అక్కడ ఉన్నవారు చర్చించుకోవడం జరుగుతోంది.

# ఇంటర్నషిప్‌లో 22మంది విద్యార్థుల ప్రతిభ

కురబలకోట, జనవరి 27 ప్రభాతవార్త:



మిట్స్ కళాశాలకు చెందిన బిటెక్ విద్యార్థులు 22మంది ఇంటర్నషిప్‌కు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. బిటెక్‌కు చెందిన మెకానికల్ పదిమంది, ఈసిఈకు చెందిన 12మంది విద్యార్థులు తమిళ నాడులోని సేలంలోని శక్తి ఆటోమోటీవ్‌లో ఇండస్ట్రీలో నెలరోజులు పాటు ఈ విద్యార్థులు ఇంటర్నషిప్ నిర్వహించారని ఆయన తెలిపారు. కంప్యూటర్ కంట్రోల్డ్ మిషన్‌పైన పనిచేయనున్నట్లు తెలిపారు. ఈ ఇంటర్నషిప్‌లో ఒక్కొ విద్యార్థికి నెలకు రూ.7500చొప్పున నగదు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థు లను కళాశాల కరస్పాండెంట్ ఎన్.విజయభాస్కర్‌చౌదరి, ఈడి కీర్తి నాదేళ్ళ, కోఆర్డినేటర్ ముప్పాలక్ష్మనరావు, విభాగాదిపతి డాక్టర్ రామనాథ్, అధ్యాపకులు అభినందించారు.

# కర్నాటక నుంచి అక్రమ మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

కడప క్రైం, జనవరి 27, ప్రభాతవార్త:



కర్నాటక నుంచి అక్రమ మద్యం తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఏఎస్పీ తుషార్ డూడి తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడిం చారు. మైదుకూరు జాతీయ రహదారి రావులపల్లి క్రాస్ వద్ద ఎన్‌ఫోర్స్‌మెంట్, జిల్లా టాస్క్ పోర్స్ సంయుక్త వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా కారులో కర్నాటక నుంచి అక్రమ మద్యం తరలిస్తున్న బి.మఠం చెందిన ఇండ్ల నిత్య శివరాం అనే వ్యక్తి కారు అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి రూ.1.6లక్షలు విలువైన మద్యం, రూ.8లక్షలు విలువైన కారును స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ విజయ్‌శేఖర్, ఎస్‌ఈబీ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఫ్యాక్షన్ జోన్ డీఎస్పీ చెంచుబాబు, టాస్క్‌ఫోర్స్ సీఐ పురుషోత్తం, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సీఐ విశ్వనాథ్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీకృష్ణదేవరాయలు జయంతి వేడుకలు ప్రభుత్వమే నిర్వహించాలి

కడప వైద్య విభాగం, జనవరి 27, ప్రభాతవార్త:



దక్షిణ భారతదేశాన్ని ఓటమి ఎరుగని చక్రవర్తిగా పరిపాలించి శ్రీకృష్ణ దేవరాయలు జయంతి వేడుకలను ప్రభుత్వమే నిర్వహించాలని బలిజ సంఘం రెండు రాష్ట్రాల అధ్యక్షులు వీపీ నారాయణ స్వామి, సగినాల శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శుక్రవారం శ్రీకృష్ణ దేవరాయలు 551వ జయంతి వేడుకల సందర్భంగా కడప నగరంలోని కృష్ణా సర్కిల్ వద్ద గల ఆయన విగ్రహానికి పాలాభిషేకం చేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ దక్షిన భారతదేశంలో పరిపాలించి ఓటమి ఎరుగుని మహా చక్రవర్తి శ్రీకృష్ణదేవ రాయలు అని ఆయన కీర్తిని కొనియాడారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రదాన కార్య దర్శి బండి ప్రతాప్, దుర్గాప్రసాద్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ నరేంద్రనాథ్, తుమ్మలకుంట శివశంకర్, రాష్ట్ర డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొండయ్య, బాస్ అధ్యక్షులుశివ, బలిజ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# రేపు మెగా ఉచిత వైద్య శిబిరం

కమలాపురం, జనవరి 27, ప్రభాతవార్త:

స్థానిక దర్గా ఈ గఫారియా ప్రాంగణంలో ఆదివారం ఉచిత మెగా న్యూరో వైద్య శిబిరం దర్గా ఈ గఫారియా, నవీన్ న్యూరో కేర్ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు. ఇందులో ప్రముఖ న్యూరాలజిస్ట్ ఎస్.వి.నవీన్ ప్రసాద్ రోగులను పరీక్షించి వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. పక్షపాతం, నరాల బలహీనత, తిమ్మిర్లు, మంటలు, మెడ, నడుం నొప్పి, కళ్లు తిరగడం, మైగ్రేన్ తదితర రోగులు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. రూ.3వేలు విలువైన ఎముకల సాంద్రత పరీక్ష, రూ.2వేలు విలువైన నరాల పటుత్వ పరీక్ష అలాగే షుగర్, బీపీ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారని అలాగే ఉచితంగా మందులు కూడా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

# నవ్యాంధ్ర కాపు (బలిజ) సంఘం ఎంపిక

లక్కిరెడ్డిపల్లె, జనవరి 27, ప్రభాతవార్త:

మండలంలో నూతనంగా నవ్యాంధ్ర కాపు (బలిజ) సంఘం ఎంపిక చేసినట్లు సంఘం వ్యవస్థాపకుడు వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం లక్కిరెడ్డి పల్లె మండల బలిజ సంఘం నూతన కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీలు సహా వ్యవస్థాపకుడు కడియాల వెంకట సూర్యప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని బలిజ కులస్తులు అంతా కలిసి సంఘాన్ని ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా నగుబోతు భాస్కర్, గౌరవాధ్యక్షులుగా శంకర్ ప్రసాద్, మచ్చా రెడ్డన్న, కాలువ సుబ్బరాయుడు, ఉపాధ్యక్షులుగా కావలి ఆంజనేయులు, రాజాబు, శ్రీనివవాసులు, గంగిశెట్టి, రాజా, డీలర్ రెడ్డయ్య, డీలర్ ప్రసాద్ ఎంపిక కాగా ప్రధాన కార్యదర్శి యనమల విశ్వనాథ్, సహాయ కార్యదర్శి ఆంజనేయులు, ఆర్థిక కార్యదర్శిగా గంట వెంకట కృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా గోవింద్, శ్రీకాంత్, సేవా స్వీనర్‌గా పకీరయ్య, సెక్రటరీలు చిన్నకొండు భాస్కర్, ఆవుల ఆంజనేయులు, మచ్చ జయరాం, నంది బాబు, మీడియా కన్వీనర్లుగా ధనుంజయ సురేష్, జాయింట్ సెక్రటరీలు శివశంకర్, కొనంపేట భాస్కర్, కస్తూరాజు గారిపల్లె మధుసూదన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. అనంతరం వారందరూ కలిసి ప్రమాణం చేస్తూ తమకు అప్పగించిన బాధ్యతలను తమ వంతుగా భావించి సంఘానికి న్యాయం చేస్తామని తెలిపారు.

# క్రమ శిక్షణ నిబద్ధతకు మారుపేరు వైసిపి

ప్రొద్దుటూరు జనవరి 27, ప్రభాతవార్త



మూడు రోజుల క్రితం బెంగళూరు దొంగ నోట్ల కేసులో ఆరోపించబడిన రసపుత్ర రజినిని క్రమశిక్షణకు నిబద్ధతకు మారుపేరు అయిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెన్షన్ చేస్తూ బొందిలి కార్పొరేషన్ డైరెక్టర్ పదవి నుండి తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసినట్లు పద్మశాలియ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ జింకా విజయలక్ష్మి వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజకవర్గం టిడిపి వైసిపి పార్టీల నాయకుల మధ్య వ్యత్యాసాన్ని ఆమె వివరించారు. గతంలో మున్సిపల్ పరిధిలోని పొదుపు సంఘాల పేద మహిళల సొమ్మును టిడిపి పట్టణ అధ్యక్షురాలు భోగాల లక్ష్మీనారాయణమ్మ 30 లక్షలు కాజేసిందని మహిళలు ఆమె ఇంటి ఎదురుగా ధర్నాలు నిర్వహించి కేసులు నమోదు చేసిన నేపథ్యంలో ఆమెపై ఇప్పటివరకు తెలుగుదేశం పార్టీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఇప్పటికైనా రాజకీయ పరిణతితో రాజకీయాలు చేయాలని ఆమె హితవు పలికారు. రాష్ట్ర దివాంగ కార్పొరేషన్ డైరెక్టర్ నాగలక్ష్మి నరసింహారావు మాట్లాడారు. ఇప్పటికైనా ప్రజా జీవితంలో ప్రజలకు మేలు చేసే పనులు చేసి వారి అభిమానాన్ని సంపాదించు కోవాలని ఆయన హితవు పలికారు. సమావేశంలో అరెకటిక రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఉమామహేశ్వరి, సగర రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పర మురళి, దేవాంగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నాగలక్ష్మి నరసింహారావు, కృష్ణ బలిజ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తుపాకుల వెంకటరమణ పాల్గొన్నారు.

# యువగళం విజయవంతం కావాలని పూజలు

ప్రొద్దుటూరు జనవరి 27, ప్రభాతవార్త



యువ గళం పేరుతో నారా లోకేష్ చేపట్టిన మహా పాదయాత్రకు వెళుతున్న సందర్భంలో ఎటువంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా పాదయాత్ర జరగాలని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు శుక్రవారం కడప జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ గండి వీరాంజనేయ స్వామి దేవస్థానం నందు 101 టెంకాయలను కొట్టి స్వామివారిని వేడుకున్నారు. అనంతరం యువగళం పాదయాత్ర చేస్తున్న లోకేష్ కి సంఘీభావం తెలిపేందుకు కుప్పంకు తెలుగు యువత సభ్యులు బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో తెలుగు జిల్లా కార్యదర్శి యమ్మనూరు ఆంజనేయులు, ప్రొద్దుటూరు మండల ఉపాధ్యక్షుడు షరీఫ్ (కవి) ప్రొద్దుటూరు పట్టణ తెలుగు యువత కార్యదర్శి సాయిరాం పాల్గొన్నారు.

# తులసి సేవా సంఘం ఆధ్వర్యంలో అన్నదానం, పండ్ల పంపిణీ

ప్రొద్దుటూరు జనవరి 27, ప్రభాతవార్త



తులసి సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక విజయేశ్వరీ వృద్ధాశ్రమంలో దాదాపు 60 మందికి అన్నదానం, విద్యార్థి అనాథశరణాలయంలో దాదాపు 20 మంది చిన్నారులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు మల్లెపూల తులసి మాట్లాడుతూ తమ సంస్థను నూతనంగా ఏర్పాటు చేసిన సందర్భంగా సంస్థ తరఫున సేవా కార్యక్రమాలు నిర్వహించాలనే సదుద్దేశంతో ముందుగా వృద్ధులకు, అనాథ చిన్నారులకు ఆకలి తీర్చామన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో తులసి సేవా సంఘం సభ్యులు అనురాధ, వినిత తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్ పాదయాత్రకు టిడిపి నాయకులు

రామసముద్రం, జనవరి 27 ప్రభాతవార్త :



టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ కుప్పంలో శుక్రవారం చేపట్టిన యువగళం పాదయాత్రకు మండల టిడిపి నాయకులు విజయగౌడు ఆధ్వర్యంలో మండలం నుంచి భారీగా తరలివెళ్లారు. రామ సముద్రం మండలంనుంచి నారా లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని విజయగౌడు చేయి చేయి కలపుదాం టిడిపిని గెలిపించు కొందామంటూ ప్రతి టిడిపి కార్యకర్తలను ఉత్సాహ పరిచారు. ఇదే స్పూర్తితో టిడిపి నాయకులు, కార్యకర్తలు లోకేష్ పాదయాత్రకు సంఘీ భావంకు బయలుదేరారు. ఈ సందర్భంగా విజయగౌడు మాట్లాడుతూ లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసినట్లు పేర్కొంటూ పాదయాత్ర విజయవంతమైన టిడిపి అధికారంలోకి రావాలని కోరు కొంటున్నట్లు పేర్కొన్నారు. విజయగౌడుతోపాటు చిన్నస్వామి, రాజేష్ స్వామి, టేకులపల్లె రమణ, విజయకుమార్, మల్లికార్జున, సలీం, శ్రీనివాసులు, నాగప్ప, నాగరాజు, సుధాకర్, నారాయణరెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువగళం పాదయాత్రలో గంటా నరహరి

మదనపల్లె, జనవరి 27 ప్రభాతవార్త :



కుప్పంలో తెలుగుదేశం జాతీయ కార్యదర్శి నారా లోకేష్ శుక్రవారం చేపట్టి న యువగళం పాదయాత్రలో రాజంపేట ఎంపి అభ్యర్థి గంటా నరహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజంపేట పార్లమెంటులోని ఏడు నియోజకవర్గాల అభ్యర్థులతో గంటా నరహరి కలియతిరిగారు. పాదయాత్రలో లోకేష్ వెంట వరదరాజుల స్వామి ఆలయం నుంచి చివరి వరకు పాల్గొన్నారు. తన పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గా ల్లోని టిడిపి నాయకులు, కార్యకర్తలు పాదయాత్రలో పాల్గొని విజయవంత మయ్యేలా చూడాలని కోరారు. కుప్పంలో చేపట్టిన పాదయాత్రలో గంటా నరహరితో పాటు మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్, జయరామ్‌నాయుడు, ఇతర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# సర్వభూపాల వాహనంపై ఊరేగింపుగా శ్రీనివాసుడు

తంబళ్లపల్లె, జనవరి 27, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలోని కోసువారి పల్లెలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర ఆలయంలో శుక్రవారం స్వామి వారు సర్వభూపాల వాహనంపై శ్రీనివాసుడు పురవీధుల్లో ఊరేగాడు. ఉదయం ధూప దీప నైవేద్యాలతో పాటు స్వామి వారి ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు, నిర్వహించి అనంతరం స్వామి వారిని సర్వ భూపాల వాహనంపై మాఢవీధుల్లో స్వామి వారితో పాటు దేవేరీలను ఊరేగించారు. కార్యక్రమం డిప్యూటీ ఈవో వరలక్ష్మీ, సూపరింటెండెంట్ ముని చెంగల్ రాయలు, టీటీడీ అర్చకుడు విశ్వనాథ్ భట్టార్ ఆధ్వర్యంలో స్వామికి ప్రత్యేక పూజలు వందలాదిగా వచ్చిన భక్తులకు ఆశీర్వాదాలతో పాటు ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మంగళ వాయిద్యాలు, కోలాటాలు, భజనలు, కీర్తనలు, స్తోత్రాలు గానం చేశారు.

# యువగళం కుప్పం పయనం

తంబళ్లపల్లె, జనవరి 27, ప్రభాతవార్త:



రాష్ట్ర మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో కుమారుడు లోకేష్ శుక్రవారం కుప్పంలో తలపెట్టిన యువ గళం పాదయాత్రకు తంబళ్లపల్లె మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా క్రాస్‌రోడ్డులో ఉదయమే మండలంలోని నాయకులు తమ వాహనాలతో చంద్రబాబు నాయుడు నాయకత్వం, మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ నాయకవత్వం వర్ధిల్లాలని నినాదాలు చేస్తూ ర్యాలీగా తరలి వెళ్లారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి కృష్ణమూర్తి నాయుడు, యువత అధ్యక్షుడు గంగరాజు, క్లస్టర్ ఇన్‌ఛార్జి బేరీ శ్రీనివాసులు, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నరసింహులు, మ్యూజికల్ శివ, పీర్ల మాబు, గట్టుమీద శంకర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ చలపతి నాయుడు, గోపి దిన్నె మాజీ ప్రజా ప్రతినిధులు తరలి వెళ్లారు.

# నేడు రథసప్తమికి భారీ బందోబస్తు

## – కడప డీఎస్పీ వెంకట శివారెడ్డి

కడప క్రైం, జనవరి 27, ప్రభాతవార్త:

తిరుమల తొలి గడప దేవుని కడప శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రస్తుతం వార్షిక బ్రహ్మోత్సవాలు కొన సాగు తున్నాయి. ఈనెల 28న దేవుని కడపలో రథసప్తమి సందర్భంగా అంగ రంగ వైభవంగా వేడుకలు జరగనున్నాయి. ఈ సందర్భంగా భారీ భద్రత ఏర్పాట్లు నిర్వహించనున్నట్లు కడప డీఎస్పీ వెంకట శివారెడ్డి తెలిపారు. శుక్రవారం నగరంలోని తమ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ బందోబస్తుకు డీఎస్పీతో పాటు ఆరుగురు సీఐలు, 11 మంది ఎస్సైలు, 200 మంది సిబ్బందితో భారీ బందో బస్తు నిర్వహిస్తున్నామన్నారు. దొంగతనాలు, ఈవ్‌టీజిం గ్ లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకునేందుకు చర్యలు చేపట్టామన్నారు.

# అనధికారిక ఫ్లెక్సీలపై చర్యలు చేపడతాం

## కడప డీఎస్పీ బి.వెంకట శివారెడ్డి హెచ్చరిక

కడప క్రైం, జనవరి 27, ప్రభాతవార్త:

కడప నగర పరిధిలోని వివిధ కూడళ్లలో ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీలలో అనుమతులు లేకుండా ఏర్పాటు చేసినా, అనుమతులు తీసుకున్న వారిలో గడువు రోజుల లోపు తొలగించకపోయినా జిల్లా ఎస్పీ అన్బురాజన్ ఆదేశాల మేరకు తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని కడప డీఎస్పీ వెంకట శివారెడ్డి తెలిపారు. శుక్రవారం కడపలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అనధికారిక ఫ్లెక్సీలపై చర్యలు చేపడతామన్నారు. నగరపాలక సంస్థ, ఇతర ప్రభుత్వ సంస్థల నుంచి అనుమతులు పొందిన వారు తాము ఏర్పాటు చేసుకునే ఫ్లెక్సీలను తామే కాపాడుకోవాలన్నారు. గాలికి, వానకు చిరిగినా, వివాదాలకు దిగకుండా వాటిని అప్రమత్తంగా కాపాడుకోవాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. అనవసరంగా అల్లర్లకు, చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందుకోసం ఫ్లెక్సీల ఏర్పాటుపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామన్నారు. ఈ విధానాన్ని ప్రజలు, వ్యాపారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు గమనించి పోలీసులకు, సంబంధిత అధికారులకు సహకరించాలని డీఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# యువగళం పాదయాత్రకు సంఘీబావం

మదనపల్లె, జనవరి 27 ప్రభాతవార్త :



రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అరాచకపాలనపై ప్రజలను చైతన్య వంతుల్ని చేయడమే లక్ష్యంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేపట్టిన ఆయనకు సంఘీభావంగా నియోజకవర్గ టిడిపి నాయకులు జయరామ్‌నాయుడు వెళ్ళారు. ఈయనతో పాటు రాష్ట్ర నలమూలల నుంచి టిడిపి శ్రేణులు భారీగా కుప్పంకు చేరుకొన్నారు. పార్టీ ముఖ్య నాయకులతో కలసి యువగళంలో పాల్గొన్న జయరామ్‌నాయుడుతోపాటు చీకలబైలు సర్పంచ్ ప్రభాకర్, చలపతినాయుడు, గోపి, శివకుమార్‌లు కలరు.

# ముగ్గురు విఆర్‌ఏలకు ప్రశంసాపత్రాలు

నిమ్మనపల్లె, జనవరి 27 ప్రభాతవార్త:



నిమ్మనపల్లె మండలంలో పని చేయు ముగ్గురు విఆర్ఏలకు రిపబ్లిక్‌డే సందర్భంగా ప్రభుత్వం ప్రశంసాపత్రాలు అందజేసింది. మదనపల్లె ఆర్డీఓ ఎంఎస్. మురళి చేతుల మీదుగా ఈ పత్రాలు అందుకొన్నవారిలో నిమ్మనపల్లె నుంచి విఆర్ఏ శ్రీనివాసులు, అగ్రహారం నుంచి విఆర్ఏ వాసు, ముష్టూరు నుంచి విఆర్ఏ బాషాలు కలరు.

# నిమ్మనపల్లె నుంచి బయలుదేరిన టిడిపి నాయకులు

నిమ్మనపల్లె, జనవరి 27 ప్రభాతవార్త:

మండలం నుంచి భారీ సంఖ్యలో కుప్పంలో శుక్రవారం ప్రారంభమయ్యే లోకేష్ యువగళం పాదయాత్రకు మదన పల్లె ఇన్‌చార్జ్ దొమ్మలపాటి రమేష్ ఆధ్వ ర్యంలో భారీ సంఖ్యలో భయలుదేరారు. బయలుదేరిన వారిలో పార్టీ మండల అధ్యక్షులు కుర్రారమణ, క్లస్టర్ ఇన్‌చార్జ్ మునిరత్న, రాజంపేట బిసి అధికార ప్రతినిధి లక్ష్మన్న, రాజంపేట అధికార పార్టీ కన్వీనర్ ఆర్‌జె.వెంకటేష్, టిడిపి నాయకులు సుధాకర్‌రావు, నరేంద్ర, చంద్ర, భూపతి, విజయ్ కలరు.

# గిరి పుత్రికకు ఉత్తమ పురస్కారం

పీలేరు, కలికిరి, జనవరి 27 ప్రభాతవార్తః



గిరిజన కాలనీకి చెందిన జగన్నాథం లక్ష్మీదేవి తిరుమల తిరుపతి దేవస్థానం బర్డ్స్ ఆసుపత్రిలో ఏఎన్‌ఎంగా సేవలందించారు. ఆమె సేవలను గుర్తించిన ఈఓ ధర్మారెడ్డి ఎగ్జిగూటివ్ సదా భార్గవి బర్డ్స్ డైరెక్టర్ రెడ్డెప్ప ఆర్‌ఎంఓ కిశోర్ నర్సింగ్ సూపరింటెండెంట్ జయలక్ష్మీ ఆధ్వర్యంలో లక్ష్మీదేవి సేవలు గుర్తించి ఉత్తమ ఎంప్లాయ్‌గా రజిత పతకం, ప్రశంసాపత్రాన్ని అందజేశారు. లక్ష్మీదేవికి అవార్డు రావడంతో గిరిజన నాయకుడు శ్రీనివాసవర్మ, జగన్నాథం జనార్ధన జగన్నాథంగౌరి పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

## – ఢిల్లీలో వైసీపీ నేతలు ప్రార్థనలు

కడప ఏడురోడ్లు, జనవరి 27, ప్రభాతవార్త:



తీర్థ యాత్రలో భాగంగా వైసీపీ నేతలు సుభాన్ బాషా, కార్పొరేటర్లు చాక్లెట్ గౌస్ బాషా, అలీ అక్బర్, షంషీర్,నిజాం ఢిల్లీలో వెలసిన హజరత్ నిజాముద్దీన్ ఔలియ దర్గాను దర్శించుకొని చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో విరజిల్లాలని, మేయర్ సురేష్‌బాబు ఆరోగ్యం మెరుగుపడాలని ఎమ్మెల్యే రవిరెడ్డి మంత్రి కావాలని, డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా తిరిగి డిప్యూటీ సీఎం కావాలని, ఎంపీ అవినాష్‌రెడ్డి కేంద్ర మంత్రి కావాలని, రాష్ట్రం లో మళ్లీ వైసీపీ అధికారంలోకి రావాలని, జగన్ సీఎం కావాలని కోరారు.

# స్వాతంత్ర్య సమరయోధులు త్యాగాలు మరువలేనివి

## – పీఠాధిపతి హుసేని సాహెబ్

కడప ఏడురోడ్లు, జనవరి 27, ప్రభాతవార్త:



నగరంలోని హుసేనియా నగర్, ఎల్ఎఫ్ వీధిలో ఉన్న ఆస్థాన ఏ హుసేనియా పీఠంలో గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా పీఠం పీఠాధిపతి సయ్యద్ షా మొహ్మద్ షెహజాద్ హుసేని సాహెబ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం సమరయోధులు చేసిన త్యాగాలు మరువ లేమన్నారు. కార్యక్రమంలో ముస్లిం ప్రముఖులు ముఫ్తీ సయ్యద్ సలీం బుఖారి, సయ్యద్ అబ్దుల్ మన్నాన్ హుసేని, సయ్యద్ అబ్దుల్‌హన్నాన్ హుసేని పాల్గొన్నారు.

# హాత్ సే హాత్ జోడో అభియాన్ పరిశీలకులుగా నజీర్ అహ్మద్

కడప ఏడురోడ్లు, జనవరి 27, ప్రభాతవార్త:



రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ఈనెల 30న కాశ్మీర్లో ముగు స్తుంది. తరువాత హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమం మన రాష్ట్రం లో జనవరి 26 నుంచి మార్చి 26 వరకు ప్రతి జిల్లాలో జరుగుతుంది. ఈ కార్య క్రమానికి అనంతపురం జిల్లా పరిశీలకులుగా డీసీసీ మాజీ అధ్యక్షులు నజీర్ అహ్మద్‌ను పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు నియమించారు. ఈ సందర్భంగా నజీర్ అహ్మద్, రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజుకు ధన్యవాదాలు తెలిపారు.

# విజయవాడలో ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర కార్యాలయం ప్రారంభం

కడప వైద్యవిభాగం, జనవరి 27, ప్రభాతవార్త:



విజయవాడలో ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర కార్యాలయాన్ని ముస్లిం ఐక్య వేదిక గౌరవాధ్యక్షులు సయ్యద్ సలావుద్దీన్, జియాల రెహామాన్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం సోదరులు సమస్యలు ముస్లిం ఐక్యవేదిక కార్యాలయం దృష్టికి తీసుకొచ్చిన యెడల ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరించడం కోసం కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర కార్యాలయం ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమని తెలిపారు. కార్యక్రమంలో ముస్లిం ఐక్య వేదిక నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# 31న ఈపీఎఫ్ కార్యాలయం వద్ద ధర్నా

కడప వైద్యవిభాగం, జనవరి 27, ప్రభాతవార్త:



ఈపీఎఫ్ పెన్షన్ పునరుద్దరణ పీఎఫ్ నిధులు చెల్లించుట కోసం ఆందోళన కార్యక్రమాన్ని ఈనెల 31న ధర్నా కార్యక్రమం జయప్రదం చేయాలని శుక్రవారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కామనూరు శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం నుంచి రిటైర్ అవుతున్న ఏపీజీబీ విశ్రాంత ఉద్యోగులకు కొత్త ఫ్యామిలీ పెన్షనర్లకు రావాల్సిన పీఎఫ్ నిధులు పెన్షన్ చెల్లింపును ఎంప్లాయిస్ ప్రావిడెండ్ ఫండ్ ప్రాంతీయ కార్యాలయం నుంచి కడప వారు పూర్తిగా నిలిపివేశారు. ఈ నేపథ్యం లో బ్యాంక్ యాజమాన్యం వారిని మరియు పీఎఫ్ కార్యాలయం వారిని తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని ఈ మేరకు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందని ప్రతి ఒక్కరూ హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రమణారెడ్డి, మధు, వీరమల్లేష్ పాల్గొన్నారు.

# యూత్ పార్లమెంట్‌కు జిల్లా నుంచి 10 మందికి అర్హత

## – నెహ్రూ యువకేంద్ర జిల్లా యువ అధికారి మణికంఠ

కడప వైద్యవిభాగం, జనవరి 27, ప్రభాతవార్త:



భారత ప్రభుత్వం నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జాతీయ యూత్ పార్లమెంటు కార్యక్రమంలో భాగంగా యువతకు పార్లమెంటులో ప్రసంగించే అరుదైన అవకాశం కోసం జిల్లా స్థాయిలో పోటీలు స్థానిక బాలాజీ నగర్‌లోని నెహ్రూ యువ కేంద్ర కార్యాలయంలో వర్చువల్ విధానం జరిగాయని నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి మణికంట ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో 10 మంది అర్హత సాధించారని పేర్కొన్నారు.

# ఘన సన్మానం

కడప వైద్యవిభాగం, జనవరి 27, ప్రభాతవార్త:



తెదేపా నాయకుడు ఎస్.గోవర్ధన్ రెడ్డి కడప ద్వారకా నగర్‌లో నిర్మించిన నూతన గృహ ప్రవేశం సందర్భంగా శుక్రవారం ఆయన్ను శాలువాతో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి అమూరి బాలదాసు సత్కరించారు. ఆయనతో పాటు టీడీపీ నగర ఉపాధ్యక్షులు అడ్వకేట్ లింగాల శివశంకర్‌రెడ్డి, బీసీ సెల్ నగర కుప్పం మల్లికార్జున మైనార్టీ నగర అధ్యక్షులు ఇమ్రాన్ పాల్గొన్నారు.

### గోవర్ధన్‌రెడ్డి సంగం గ్రూప్ శుభాకాంక్షలు

టీడీపీ సీనియర్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి నూతన గృహ ప్రవేశం సందర్భంగా సంగం గ్రూప్ అధినేత మాజీ వక్ఫ్ బోర్డు ఛైర్మన్ నజీరుద్దీన్, దంత వైద్యులు నజీమ్‌ఉద్దీన్‌లు గోవర్ధన్‌రెడ్డికి పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

# చదువుకున్న బడికే దాతగా మారిన సిద్ధారెడ్డి

తంబళ్లపల్లె, జనవరి 27, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలం మారుమూల గంగిరెడ్డిపల్లె పంచాయతీ పాఠ శాలలో చదువుకొని తాను చదువుకున్న పాఠశాల విద్యార్థులకు తన తల్లిదండ్రులు లక్ష్మీదేవమ్మ, నర్సారెడ్డి జ్ఞాపకార్థం సామగ్రిని అందించడం ఆదర్శనీయ మని ఎంఈవో త్యాగరాజు కొనియాడారు. ఈ సందర్భంగా దాత జీవీ సిద్ధారెడ్డి మాట్లాడుతూ చదువుకు కులం, మతం, జాతి, ప్రాంతం లేదని ప్రతి ఒక్కరూ కష్టపడి చదివితే ఏదైనా సాధ్యమేనని అందులో పోరాట పటిమ చూపించాలన్నారు. కార్యక్రమంలో సిద్ధారెడ్డి సోదరులు విష్ణువర్ధన్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, రిటైర్డ్ టీచర్ జీవీ ప్రసాద్ హెచ్‌ఎం ఈశ్వరమ్మ, కళ్యాణలక్ష్మీ, సర్పంచ్ తులసి నాయక్, పాఠశాల కమిటీ ఛైర్మన్ రజియా, సీఆర్‌పీ సుధాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## లోకేష్ పాదయాత్రలో రాముడు

రాయచోటి.జనవరి27 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి మాజీ మంత్రి నారాలోకేష్‌బాబు కుప్పం నుంచి శుక్రవారం ప్రారంభించిన పాదయాత్రలో రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువనాయకుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి లోకేష్‌బాబుతో కలిసి తొలిఅడుగు వేశారు. కడపకు విచ్చేసి నారాలోకేష్‌బాబుతో కలిసి తిరుమల శ్రీవారి దర్శనం చేసుకుని అనంతరం కుప్పం పాదయాత్రకు వెళ్లారు. రాంప్రసాద్‌రెడ్డి తన ముఖ్య అనుచరులతో పాదయాత్రలో పాల్గొన్నారు.

## ఓటరుకార్డుకు ఆధార్ అనుసందానం తప్పనిసరి

వేంపల్లె, జనవరి 27, ప్రభాతవార్త :



ఓటరు గుర్తింపు కార్డుకు ఆధార్ అనుసంధానం తప్పనిసరిగా చేసుకోవాలని తహసీల్దారు ఎన్.చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వేంపల్లెలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఓటరుకు ఆధార్ అనుసంధానం ప్రక్రియ కోసం సంబంధిత బూత్‌లెవెల్ అధికారి లేదా తహసీల్దారు కార్యాలయంలో అనుసంధానం చేసుకోవాలని సూచించారు.

## గృహ నిర్మాణంపై సమీక్ష

దువ్వూరు, జనవరి 27, ప్రభాతవార్త:

స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని సభాభవన్‌లో శుక్రవారం గృహ నిర్మాణంపై మండల ప్రత్యేక అధికారి అడా వైస్‌ఛైర్మన్ ఓబులేసు నందన్ సమీక్ష నిర్వహించారు. ఇందులో మండలంలో పక్కా గృహాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని పేర్కొన్నారు. మండలంలోని గుడిపాడు, చింతకుంట, దువ్వూరు, ఎడమడక గ్రామాల్లోని జగనన్న లేఅవుట్లలో పక్కా గృహాల నిర్మాణం త్వరితగతిన జరిగేలా సచివాలయంలో పనిచేసే ఇంజినీరింగ్ అసిస్టెంట్లు కృషి చేయాలన్నారు. మండలంలోని 23 పంచాయతీల్లో కూడా ఇళ్లు కేటాయించారని వాటిని కూడా పూర్తి చేయాలన్నారు. హెల్త్‌క్లినిక్, ఆర్‌బీకేలు తదితర వాటిని పూర్తి చేయాలన్నారు. ఎప్పటికప్పుడు చేసిన పనులకు బిల్లులు కూడా చెల్లిస్తామన్నారు.కార్యక్రమంలో ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి, వెలుగు ఏపీఎం శ్రీధర్, సచివాలయ సిబ్బంది, వీఆర్వోలు, కార్యదర్శులు, ఏఈ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని ఆలయాల్లో ప్రత్యేక పూజలు

పోరుమామిళ్ళ రూరల్, జనవరి 27 ప్రభాతవార్త:



పోరుమామిళ్ళ పట్టణంలోని లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పోరుమామిళ్ళ మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ టెంకాయలు కొటి్ట ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె పల్లె నుండి పాదయాత్రకు అధిక సంఖ్యలో కార్యక ర్తలు హాజరై యువగళం పాదయాత్ర విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదే విధంగా ఈ పాదయాత్రలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుం డా ఆ దేవుని ప్రార్థిస్తున్నామన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తలపెట్టిన పాదయాత్ర విజయవంతం కావాలని టిడిపి నాయకులు పోరుమామిళ్ళ పట్టణంలోని శ్రీ లక్ష్మీవెంకటేశ్వరాలయంలో పూజలు చేశారు. నారా లోకేష్ కుప్పం నియోజకవర్గంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు పాదయాత్ర ప్రారంభించిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మండల టిడిపి అధ్యక్షుడు భైరవ ప్రసాద్ పట్టణ అధ్యక్షుడు తుపల్లె మస్తాన్, జిల్లా మాజీ వాణిజ్య విభాగం అధ్యక్షుడుకె. రామసుబ్బారావు, సీనియర్ నాయకుడు సీతా వెంకటసుబ్బయ్య బిజె భాష ఆధ్వర్యంలో ఆలయంలో పూజలు నిర్వహించారు. లోకేష్ యాత్రకు ఎలాంటి ఆటంకాలు జరగకుండా పాదయాత్ర దిగ్విజయంగా జరగాలని 101 టెంకాయలు కొట్టారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు అధికారి రాజ,సత్యరాజు పాల్గొన్నారు.

## గండిక్షేత్రంలో శాశ్వత నిత్యాన్నదాన పథకానికి రూ.2,25,580

చక్రాయపేట, జనవరి 27ప్రభాతవార్త:

శ్రీ వీరాంజనేయ స్వామి గండిక్షేత్రంలో నిత్యాన్నదాన పథకానికి శుక్రవారం డాలర్ సుబ్బారెడ్డి ధర్మపత్ని శారద వేంపల్లె రూ.1,00,116, కోగటం రామ చంద్రారెడ్డి ధర్మపత్ని సుజాత రూ.50,116, బి. రామకృష్ణారెడ్డి ధర్మపత్ని సుజాత రూ.25,116, ఆర్. చంద్రమౌళి ధర్మపత్ని తులశమ్మ 25,116, సింగారెడ్డి అరుణ్‌కుమార్‌రెడ్డి రూ. 25,116లు ఇచ్చారు. వీరికి ప్రధాన అర్చకులు కేసరిస్వామి, రాజాస్వామిలు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## యువగలంలో పాల్గొన్న పంతగాని

రైల్వేకోడూరు రూరల్, జనవరి 27 ప్రభాతవార్త



రాష్ట్ర తెలుగుదేశంపార్టీ అధిష్టానం ఆధ్వర్యంలో జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగలం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న విషయం విధితమే. ఈనేపథ్యంలో శుక్రవారం నారా లోకేష్ పాదయాత్రకు సంఘీభావంగా కుప్పంలో రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులుగా ఆయన యువతను ఉత్తేజపరుస్తూ అద్భుతమైన కళాకారులతో ఆయన స్టేటి కార్యక్రమాలను నిర్వహించి అనంతరం కళాకారులతో వివిధ బంగిమల్లో నృత్యం చేసి ఆడియన్స్‌ను ఆకట్టుకొని అందరిచేత శభాష్ పంతగాని అనిపించుకొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత నాయకులు బొక్కసం సునీల్, కోడూరుకు చెందిన యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణదేవరాయుల 552వ జయంతి

రైల్వేకోడూరు రూరల్, జనవరి 27 ప్రభాతవార్త



రైల్వేకోడూరు పట్టణంలోని ప్రధాన రహదారి వద్ద ఉన్న శ్రీకృష్ణదేవరాయుల విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించి 552వ జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్‌ను కట్‌చేసి పలువురికి పంచి పెట్టినట్లు కొండేటి రమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంద్రా నాగేంద్ర, కొండేటి చలపతి, నాగేంద్ర, బాల, దేవరాజు, నవీన్, మణి, నగిరిపాటి మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు పునర్వైభవం తథ్యం

వేంపల్లె, జనవరి 27, ప్రభాతవార్త :



ప్రస్తుత పరిస్థితులు చూస్తోంటే అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పునర్వైభవం తథ్యమని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. 2019లో జరిగిన గత సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 52లోక్‌సభ సీట్లు వచ్చాయన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో లోక్‌సభ ఎన్నికలు జరిగితే 191 సీట్లు వస్తాయని ఇండియాటుడే సి వోటర్స్ మూడ్ ఆఫ్ ది నేషన్ సర్వే తెలిపిందన్నారు. గత ఎన్నికల కంటే ఈసారి 139సీట్లు పెరుగుతాయన్నారు. దీన్నిబట్టి దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ భారీగా పుంజుకున్నట్లు అర్థమవుతోందన్నారు. వచ్చే ఎన్నికల్లోపు కాంగ్రెస్ పార్టీ మరింత పుంజుకుంటుందని, దాదాపు 300లోక్‌సభ సీట్లు వస్తాయన్నారు.

## వైభవంగా వేంకటేశ్వరస్వామి కళ్యాణం

పెనగలూరు, జనవరి 27 ప్రభాతవార్త

అంగరంగ వైభవంగా శ్రీదేవి భూదేవి సమేత వేంక టేశ్వరస్వామి కళ్యాణాన్ని శుక్రవారం నిర్వహించారు. మండల కేంద్రంలోని వేంకటేశ్వరస్వామి దేవాలయంలో కొత్త పెద్దక్రిష్ణయ్య కుమారులు మధుసూదన్‌రావు, వంశీలు వేంకటేశ్వరస్వామి కళ్యాణం నిర్వహించారు. స్వామివారికి తురక వెంకటసుబ్బయ్య కిరీటాలు వితరణ చేయగా, పెద్దక్రిష్ణయ్య కుమారులు ఆలయంలో ఆంజనేయస్వామి, వేణుగోపాలుడు, నైనేశ్వర విగ్రహాలను ప్రతిష్ఠింపజేశారు. అనంతరం వందలాది మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. అలాగే ఆలయ ప్రాంగణంలో గ్రామోత్సవం గురించి చర్చించి గతంలో కళ్యాణం అనంతరం స్వామివారి ఆలయం చుట్టూ గ్రామోత్సవం నిర్వహించేవారు. అయితే పెనగలూరు గ్రామ పెద్దలు శుక్రవారం నుండి రాబోవు రోజుల్లో కళ్యాణం అనంతరం పెనగలూరు పురవీధుల్లో స్వామివారిని గ్రామోత్సవం నిర్వహించాలని శాసనం చేశారు. దాదాపుగా 10 సంవత్సరాలు గుడి నిర్మాణం అయినప్పటికి వేణుగోపాలస్వామి పార్వేటి స్థలంలో గుడి నిర్మాణం చేపట్టారు. అయితే పార్వేటి స్థలం పెనగలూరు వేణుగోపాలస్వామి స్థలం కాబట్టి గ్రామస్థులందరూ మా గ్రామానికి కచ్చితంగా రావాలనే ఉద్దేశ్యంతో పెనగలూరు పురోహితులు చెంచు సుబ్బనరసయ్య, గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో నిర్ణయించుకొని మొదటిసారి పెనగలూరు పురవీధుల్లో శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు స్వామివారి తీర్థ ప్రసాదాలు సమర్పించుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితులు శేఖర్‌స్వామి, గ్రామ పెద్దలు గంగిరెడ్డి, ధనుంజయ్య, శ్రీనివాసులు, రాంప్రసాద్, విజయ్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న కొండూరు రవింద్రరాజు

సంబేపల్లి.జనవరి27 ప్రభాతవార్త



రాయచోటి అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలం బిసి హాస్టల్ వార్డెన్‌గా పనిచేస్తున్న కొండూరు రవీంద్రరాజు గురువారం 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ చేతులు మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. రాయచోటిలో జరిగిన కార్యక్రమంలో ఉత్తమ సేవలందించిన వీరికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రవీంద్రరాజు మాట్లాడుతూ కలెక్టర్ చేతులు మీదుగా ప్రశంసా పత్రం అందుకోవడం నాకు ఎంతో గర్వంగా ఉందని ఈ ప్రశంసా పత్రంతో నాకు మరింత భాద్యత పెరిగిందని హాస్టల్ అభివృద్ధికి మరింత కృషి చేస్తానన్నారు.

## అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలి

ఓబులవారిపల్లె, జనవరి 27, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతుకు ప్రభుత్వ పథకాలు అందాలనే ఉద్దేశంతో రాష్ట్రంలో అన్ని పంచాయతీల్లో రైతు భరోసా కేంద్రాలను నిర్మించారని అన్నమయ్య జిల్లా వ్యవసాయాధికారి ఉమామహేశ్వరమ్మ అన్నారు. శుక్రవారం కొర్లకుంట రైతు భరోసా కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. అనంతరం జిల్లా అగ్రికల్చర్ అడ్వైజర్ బోర్డు మెంబర్ కమిటీ ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు అధికారులు అందుబాటులో ఉండడంతో పాటు ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని సూచించారు.కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారులు కవిత, శ్రీరాములు, మధు, భావన పాల్గొన్నారు.

## మహిళా పోలీసుల పనితీరు భేష్..!

- ప్రశంసా పత్రం అందుకున్న మహిళా పోలీస్ సరస్వతి

ఓబులవారిపల్లె, జనవరి 27, ప్రభాతవార్త:



ఓబులవారిపల్లె మండలంలో పనిచేస్తున్న మహిళా పోలీస్ సరస్వతికి ఆమె అంకిత భావంతో చేసిన విధులను ప్రశంసించి గణతంత్ర దినోత్సవం సందర్భంగా అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష, ఎస్పీ విష్ణువర్ధన్‌రాజుల చేతుల మీదుగా ఆమెకు ప్రశంసా పత్రం అందించారు. మహిళా పోలీసులు బాధ్యతతో కార్యాలయంలో, సచివాలయంలో విధులు చేపట్టి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండడంతో పాటు ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరించి అలాగే వారి సమస్యలు అధికారుల దృష్టికి తేవడం, బాద్యతగా తన విధులు చేయడంతో ఆమె పనితీరును గుర్తించి కలెక్టర్ ప్రశంసా పత్రం అందించడం ఎంతో హర్షించదగ్గ విషయమని తోటి ఉద్యోగులు, ప్రజలు, మండల అధికారులు అభినందనలు తెలిపారు.

## రైతులు చిరు దాన్యాలపై ఆసక్తిని కనబరచాలి

పంజం సుకుమార్‌రెడ్డి

రైల్వేకోడూరు రూరల్, జనవరి 27 ప్రభాతవార్త



జిల్లాలోని వ్యవసాయ రైతులు చిరు దాన్యాలపై ఆసక్తిని కనబరచాలని అన్నమయ్య జిల్లా రైతు సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం అనంతరాజుపేటలోని జడ్‌పి ఉన్నత పాఠశాలలో చిరుదాన్యాలపై రైతులతో ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహార భద్రతతో పాటు ఆరోగ్య భద్రతకు కూడ ప్రతిఒక్కరు చిరు దాన్యాలను తప్పనిసరిగా వాడుకోవాలని అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తుందని, ప్రతిఒక్క రైతు ఎంతో ఉన్నత భావాలతో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత రైతులపై ఉందని ఆయన అన్నారు. జిల్లా వ్యవసాయాధికారిని ఉమామహేశ్వరి మాట్లాడుతూ చిరుదాన్యాల సాగుకు తక్కువ నీరు, తక్కువ ఖర్చు, రైతుకు మంచి ఆదాయం చేకూర్చేవిధంగా చిరుదాన్యాల సాగు పండించుకోవచ్చునని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కోడూరు వ్యవసాయ సహాయ సంచాలకులు కవిత, వ్యవసాయాధికారి సుధాకర్, ఉద్యానశాఖ అధికారి ఆసియా, వ్యవసాయాధికారులు శ్రీరాములు, కృష్ణచైతన్య, జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, ఎంపిటిసి పండేటి జనార్ధన్‌రాజు, మల్లి తదితరులు పాల్గొన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థినులు మానవహారాన్ని ఏర్పాటు చేసి చిరుదాన్యాలపై స్టాల్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది.

## సబ్‌కలెక్టర్ నుంచి అవార్డు అందుకొన్న ఉపాధ్యాయులు

రాజంపేట అర్బన్, జనవరి 27 ప్రభాతవార్త



రాజంపేట, కోడూరు నియోజకవర్గాల్లో ఉత్తమ ఉపాధ్యాయులుగా 5 మంది ఉపాధ్యాయులు సబ్‌కలెక్టర్ ఫార్మాన్ అహ్మద్‌ఖాన్ నుంచి ప్రశంసాపత్రాన్ని అందుకొన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని వీరు ఆయా మండలాల నుంచి ఎంపికయ్యారు. ఈ మేరకు ఎం.నారాయణ(రామ్‌నగర్),యు. వెంకటసుబ్బయ్య(అచ్చనపల్లె), ఎం.రమణయ్య(నారపురెడ్డిపల్లె), ఎం.వెంకటసుబ్బయ్య(సీతారాంపురం), జి.రామిరెడ్డి(బావికాడపల్లె)లు అందుకొన్నారు.

## భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలి

ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి

నందలూరు, జనవరి 27 ప్రభాతవార్త



నందలూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం గౌరవ ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన సబ్‌కలెక్టర్ ఫార్మాన్ అహ్మద్‌ఖాన్‌కు ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానించారు. శుక్రవారం ఎంపిపి భవనం నందు నిర్వహించిన సమావేశంలో భూములు కోల్పోతున్నవారికి రావాల్సిన నష్టపరిహారంలో ప్రభుత్వం సరైన న్యాయం చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఇందుకు స్పందించిన ల్యాండ్ రెవెన్యూ పరిహారాన్ని ఏవిధంగా ఉంటుందని బాధితులకు ప్రజాప్రతినిధుల సమక్షంలో సబ్‌కలెక్టర్ వివరించారు. తాము రైతుల సమస్యలు తీర్చేందుకు అహర్నిశలు కృసి చేస్తున్నామని, ల్యాండ్ రెవెన్యూ చట్ట ప్రకారమే బాధితులకు నష్టపరిహారం అందుతుందని, ఇందులో ఎటువంటి జాప్యం జరగదని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సౌభాగ్యమ్మ, తహశీల్దారు ఉదయ్‌శంకర్‌రాజు, మండల కోఆప్షన్ సభ్యులు కలీమ్, తుమ్మల శ్రీధర్‌గౌడ్, హిమగిరినాథ్, నాయకులు పాల్గొన్నారు.

ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం సందర్భంగా భూములు కోల్పోతున్న రైతుల బాధను మండలాధ్యక్షుడు మేడా విజయభాస ్కర్‌రెడ్డి వివరించారు. బాధితులకు రావాల్సిన కాంపోజిషన్ నష్టపరిహారంలో ఎటువంటి అవకతవకలకు పాల్పడినా, అన్యాయం జరిగినా ఉపేక్షించేది లేదని ఖరాకండిగా చెప్పారు.

## కాంట్రాక్టు అధ్యాపకులను క్రమబద్ధీకరించాలి

పులివెందుల, జనవరి 27, ప్రభాతవార్త :



రాష్ట్రంలో కాంట్రాక్టు ఉద్యోగ వ్యవస్థను రద్దు చే సి విద్యాశాఖలో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకులం దరినీ క్రమబద్ధీకరించాలని పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఒంటేరు శ్రీనివాసులురెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పులివెందులలోని బాలికల జూనియర్ కళాశాల, బాలికల డిగ్రీ కళాశాల, బాలుర జూనియర్ కళాశాలలను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అధ్యాపకుల సమస్య లను తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేసి వారి సర్వీసును క్రమబద్ధీకరించి రెగ్యులర్ ఉద్యోగులుగా మార్చాలన్నారు. జూని యర్ అధ్యాపకులకు ప్రిన్సిపళ్ల, డిగ్రీ అధ్యాపకులుగా పదోన్నతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైట్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ డాక్టర్ గజ్జల వేమ నారాయణరెడ్డి, విశ్రాంత వ్యాయామ అధ్యాపకులు రామసుబ్బయ్య, విశ్రాంత ఉ పాధ్యాయులు ఓబుళరెడ్డి, విజయ్‌ప్రసాద్‌రెడ్డి, శ్రీనివాసులు, కిరణ్, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలు పాటించండి

-ఎస్ఐ జయరాములు

రాయచోటి టౌన్.జనవరి27 ప్రభాతవార్త



రాయచోటి పట్టణంలో ట్రాఫిక్ నియమాలు అతిక్ర మించి పార్కింగ్ స్థలంలో కా కుండా ఎక్కడపడితే అక్కడ రహదారులపైన నిలిపిన వా హనదారులకు శుక్రవారం జరి మానాలు విధిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ జయరాములు రాయచోటిలో రహదారి ఎడమవైపు ఒకరోజు కుడివైపున ఒక రోజు వాహనాలు నిలుపుకునే విధంగా పోలీస్‌లు నిర్ణయించడం జరిగింది. కాని ఆ నియమాలకు వ్యతిరేఖంగా వాహనదారులు రహదారికి ఇరువైపులా వా హనాలను నిలిపివేయడం జరుగుతుంది. దానివల్ల రహదారిలో వెళ్లే ఇతర వాహ నదారులుకు ట్రాఫిక్ సమస్యలు తప్పడం లేదు. దాన్ని గమనించిన ట్రాఫిక్ ఎస్ఐ ప్రతిరోజూ రహదారులపై తిరుగుతూ నియమాలకు వ్యతిరేఖంగా నిలిపిన వాహ నాలకు జరిమానాలు విధిస్తూ ట్రాఫిక్ సమస్యలను నియంత్రించేందుకు ఆయన కృషి చేస్తున్నట్లు తెలిపారు. వాహనదారులు కూడా ట్రాఫిక్ సమస్యలు ఉన్నందు వల్ల అర్థం చేసుకుని వాహనాలను పార్కింగ్ స్థలంలో నిలపాలని ఆయన తెలిపా రు. రహదారికి ఇరువైపులా ఆపడం వల్ల ఇతర వాహనదారులు, పాదచారులు ట్రాఫిక్ సమస్యను ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. అందువల్ల వాహనదా రులు ట్రాఫిక్ నియమాలు పాటించి సహకరించాలని ఆయన కోరారు.

## శ్రీ చైతన్య ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ ఆధ్వర్యంలో ఎలక్ట్రీషన్ డే

బద్వేలు అర్బన్, జనవరి 27 ప్రభాతవార్త :



జనవరి 27వ తారీఖు ఎలక్ట్రీషియన్ డే సందర్భంగా శ్రీ చైతన్య ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ అసోషి యేషన్ ఆధ్వర్యంలో బద్వేలు పట్టణంలోని ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ లందరూ కలిసి నాలుగు రోడ్ల కూడ లి వరకు ర్యాలీ నిర్వహించినట్లు సీనియర్ ఎలక్ట్రీషియన్ సుందరరావు తెలిపారు. ఈ ర్యాలీలో ప్రైవేట్ ఎలక్ట్రీషియన్‌లందరూ కలిసి గుండె ఆపరేషన్ చేయించుకున్న సీనియర్ ఎలక్ట్రీషి యన్ సుందరరావుకు శ్రీ చైతన్య ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ అసోషియేషన్ ఆధ్వర్యం లో 5 వేల రూపాయలు సాధన పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు శ్రీ చైతన్య ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ అసోషి యేషన్ ప్రెసిడెంట్ సుబ్బరాయుడు, ప్రధాన కార్యదర్శి వెంకట సుబ్బయ్య చేతుల మీదుగా ఎలక్ట్రీషియన్ల సమక్షంలో అందజేయడం జరిగింది. అంతే కాకుండా ఇటీవల బిల్డింగ్ వర్క్ చేస్తుండగా జరిగిన ప్రమాదంలో గాయపడిన ఈసి మెంబర్ ఎలక్ట్రీషియన్ రవి కుమార్ పాపు యజమానుల ద్వారా వచ్చిన ఆర్థిక సహాయం 11200 రూపాయలు సాధన పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు ప్రెసిడెంట్ వాయిలేటి సుబ్బరాయుడు, ప్రధాన కార్యదర్శి వెంకట సుబ్బయ్య, కార్యదర్శి కృష్ణయ్య, జాయింట్ సెక్రటరి రాజు, ఎలక్ట్రీషియన్ల సమక్షంలో గాయపడిన రవికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ బద్వేలులోని ప్రైవేట్ ఎలక్ట్రీషియన్లందరికీ ఏమి జరిగినా శ్రీ చైతన్య ప్రైవేట్ ఎలక్ట్రికల్ అసోసియేషన్ ఎల్లపుడూ అందుబాటులో ఉండి వారి సహాయ సహకారాలు అందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రీషియన్లు, ఈసి మెంబర్లు, ప్రైవేట్ ఎలక్ట్రీషియన్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణదేవరాయల జయంతి వేడుకలు

పులివెందుల రూరల్, జనవరి 27, ప్రభాతవార్త :



పులివెందులలో బలిజ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీకృష్ణదేవ రాయల జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. బలిజ సంఘం అధ్యక్షుడు గూడూరు గురుప్రసాద్ ఆధ్వర్యంలో సభ్యులం దరు కలిసి పూలంగళ్ల సమీపంలో ఉన్న శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడ నుండి బ్యాండు వాయిద్యాల నడుమ బాణసంచా కాలుస్తూ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు ఆంజనేయులు, బొట్టుబాలయ్య, వెంకట సుబ్బయ్య, సర్వేశ్వరుడు, బాబు, మాజీ అధ్యక్షుడు సోఫాల వీరా, పెద్దవీరయ్య, సుబ్బరాయుడు, నక్కావిజయ్, శేఖర్ పాల్గొన్నారు.

## బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు క్విజ్ పోటీలు

పూర్వ విద్యార్థి ముచ్చర్ల సతీష్ సహకారంతో బహుమతులు

బద్వేలు అర్బన్, జనవరి 27 ప్రభాతవార్త :



శ్రీ కన్యకా పరమేశ్వరీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్క రించుకొని విద్యార్థులకు పాఠశాల ప్రధానో పాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి ఆధ్వ ర్యంలో క్విజ్ పోటీలను నిర్వహించారు. ముందుగా 24 టీమ్‌లకు ప్రిలిమినరీ క్విజ్ పరీక్షలు నిర్వహించి, అందులో నుండి 6 టీమ్‌లకు క్విజ్ ఫైనల్ పోటీలు నిర్వహించగా 9వ తరగతికి చెందిన మెర్సీ రాణి, మౌనిక మొదటి బహుమతి, 10వ తరగతి చదువుతున్న పవన్ తేజ, మహమ్మద్ హబీబ్ రెండవ బహుమతి, 10వ తరగతి చదువుతున్న జి.దస్తగిరి, ఎ.విష్ణువర్ధన్ మూడవ బహుమతి పొందారు. కళాశాల పూర్వ విద్యార్థి అమెరికా లో నివసిస్తున్న బద్వేలు పట్టణ వాసి ముచ్చర్ల సతీష్ బాబు క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు కెఎస్ఆర్‌యం కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో తన మిత్రుడైన క్విజ్ మాస్టర్ రియాజ్ బాషాచే ఈ క్విజ్ పోటీలను నిర్వహింప చేసి బహుమతులను అందజేశారు. అనంతరం క్విజ్ మాస్టర్ రియాజ్ బాషా మాట్లా డుతూ బాలుర ఉన్నత పాఠశాలలో చదివిన ముచ్చర్ల సతీష్ బాబు ఎంతో ఉన్నత స్థాయికి చేరుకొని తాను చదువుకున్న పాఠశాలను మరువకుండా ఆ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి వారికి బహుమతులను అందజేయడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో సోషల్ అసిస్టెంట్ సుధాకర్ రెడ్డి, సైన్స్ అసిస్టెంట్ సత్యానందరెడ్డి, శ్రీనివాసులు, తెలుగు అసిస్టెంట్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## అవార్డు గ్రహీతలకు సన్మానం

పుల్లంపేట, జనవరి 27 ప్రభాతవార్త



పుల్లంపేట మండలంలో జిల్లాస్థాయి లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా అవార్డు పొందిన 17 మందిని పుల్లంపేట మండల పరిషత్ అధ్యక్షుడు బాబుల్‌రెడ్డి తన ఛాంబర్‌లో శుక్రవారం ఘనంగా సన్మానించారు. మండలం నుంచి జిల్లా లోనే 17 మంది అవార్డులకు ఎంపికై మండలం మొదటిస్థానంలో నిలిచిందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ అవార్డులు మన మండలానికే ఎక్కువగా రావడం వల్ల మనందరిపైన మరింత బాధ్యత పెరిగిందని, ప్రతిఒక్క ఉద్యోగి మండలంలో అన్ని పనులను ప్రజలకు సకాలంలో చేసిపెడుతూ ఇంకా మంచి పేరు తెచ్చుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. తహశీల్దారు కుమార్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో రెవెన్యూశాఖ పరంగా పుల్లంపేట మండ లం ఒకటో స్థానంలో ఉందని, చేదోడు పథకంలో జిల్లాలో మూడో స్థానంలో ఉందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు గ్రహీతలతో పాటు ఎంపిడిఒ ప్రకాశం, సింగిల్‌విండో అధ్యక్షుడు రంగారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, వైఎస్ ఆర్‌సిపి మండల కన్వీనర్ ముస్తాక్, ఇంకా పలువురు ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డైరీ ఆవిష్కరణ

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 27 ప్రభాతవార్త :



ప్రొద్దుటూరు యన్జిఓ కార్యాలయము నందు వెట నరీ డిపార్ట్మెంట్ డైరీ ఆవిష్కరణ కెజె. రఘురామిరెడ్డి, ఏపీయన్జిఓ అధ్యక్షులు, ప్రొద్దుటూరు తాలూకా ఆధ్వర్యంలో ఆవిష్కరణ జరిగింది. జెవివో, వాలో అసోసి యేషన్ జిల్లా సెక్రటరీ సి సదాశివయ్య మాట్లాడుతూ 2022 సంవత్సరం అన్ని రకాలుగా మంచి జరిగిందని అలాగే 2023 సంవత్సరం కూడా మంచిగా చేసు కుంటూ ముందుకు వెళ్ళతామని తెలిపినారు. వేటనెరీ డిపార్ట్మెంట్ను గౌరవించి రెండు పర్యారాలు సహా అధ్యక్షులు ఎన్నుకొని మా సమస్యల పరిస్కారం విశ యంలో ముందు ఉన్నందులకు రఘురామిరెడ్డికి ధన్యవాదములు తెలిపారు. ఏపీయన్జిఓ అధ్యక్షులు మాట్లాడుతూ సంఘము ఎప్పుడు కూడా ఉద్యోగుల డిమాం డ్స్ మీద పోరాటం చేయడంలో ముందు ఉంటుందని మన యన్జిఓ అసోసియేషన్ కు వేటనెరీ ఉద్యగుల్ మంచి సహకారం అందించినరు అంతే కాకుండా మును ముందు కూడా మరింత సహకారం అందిచలని కోరారు.వారి సమస్యల మీద ఎంతవరకైనా పోవడానికి సంఘము ఎప్పుడు వెనకాడదు అని తెలిపారు. కార్యక్రమంలో తాలూకా సెక్రటరీ జె. రామ సుబ్బయ్య, మైదుకూరు తాలూకా వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్, ఎల్ఎస్ఏ జిల్లా వైస్ ప్రెసిడెంట్ వి. సుబ్బయ్య, జేవివో కిరణ్ కుమార్ రెడ్డి, జేఈవో జాషువా, రమేష్, అశోక్,హారిఫ్, సునీల్, సిద్దేశ్వరి, వినోద్, పాపిరెడ్డి, రామ్మోహన్ పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ నిలుపు ప్రాంతాలు

మైదుకూరు, జనవరి 27 ప్రభాతవార్త :

మైదుకూరు విద్యుత్ సబ్ స్టేషన్ లో మరమ్మత్తులు చేపడుతున్న కారణంగా శనివారం ఉదయం గం" 8:30ని " నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని మైదుకూరు 33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ భద్రయ్య శుక్రవారం ఒక ప్రకటనలలో తెలియజేశారు. కావున మైదుకూరు పట్టణ మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు గమనించి సహకరించగలరని తెలిపారు.